THE ANDHRAPATRIKA - MADRAS

ఉత్తమశైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-[illegible] వ్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్రగ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

4

300216



శ్రీమద్భగవద్గీత
(గ్రంథకర్త)
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు. 4-0-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 1118 సంపుటం 38. సంచిక 255 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. మంగళవారం 18-12-1951 వెల 1 అణా. హోల్సేల్ 0-1-2.

క్షామపీడితరాయలసీమ ఆహారసమస్యాపరిష్కారానికి ప్రభుత్వ కృషి

నెహ్రూకు ద్రవ్యం సమర్పించే గౌరవం వేలం

—(o)—

బొరంగాబాద్ వర్తకుల అహమహమిక

బొరంగాబాదు, డిసెంబరు 16. కాంగ్రెసు అధ్యక్షులగు పండిత నెహ్రూగారికి సమర్పించడానికి జిల్లా కాంగ్రెసు కమిటీవారు ద్రవ్యం వసూలుచేశారు. ఈ ద్రవ్యాన్ని పండిత నెహ్రూకు సమర్పించే గౌరవాన్ని నేటి ఉదయం ప్రముఖ వర్తకుల సభలో వేలం వేయగా 4,351 రూపాయలు లభించింది. నెహ్రూగారికి పుష్పమాల వేసే గౌరవాన్ని మరియొక వర్తకుడు 3,300 రూపాయలకు కొట్టివేయాలనుకున్నాడు. కాంగ్రెసు వసూలు పంపకార్యకర్త శ్రీ శంభుదయాళ్ శర్మ ఈ గౌరవాన్ని వేలంవేశారు. ఇట్టిగౌరవాలను వేలం వేయడం యిక్కడ ఆచారము.

ప్రజలు ఏకమై సైనికులవలె క్రమశిక్షణలోవ్యవహరిస్తేనే దేశం అభివృద్ధిచెందుతుంది- నెహ్రూ

రాయచూరు, డిసెంబరు 16: "దేశంపైబడిన కొత్త బాధ్యతలను తట్టుకొని నిలవడానికై ప్రజలందరూ సైనికగుణాలు పెంపొందించుకోవా"లని కాంగ్రెసు అధ్యక్షులు జవహర్లాల్ నెహ్రూ ఇవాళ ఇక్కడి జరిగిన బహిరంగసభలో హెచ్చరించారు.

ఆయన యింకా యిలా చెప్పారు: "ప్రజలూ ఐకమత్యం పాదు కొల్పి, వారికి సైన్యసుశిక్షణ మప్పవలసిన అవసరంఇప్పుడెంతైనా ఉంది. సైన్యం యొక్క బలం దాని వ్యవస్థమీద ఆధారపడింది. ప్రతి సైనికుడూ వ్యక్తిగతంగా స్వతంత్రించి, ఎవరి యిష్టం వచ్చినట్లు వారు పనులు చేసుకొని పోయే మాటయితే చివరకా సైన్యం అల్లరి మూకగా మాత్రమే పరిణమిస్తుంది. కాబట్టి, ప్రజ లందరూ కూడిమాడి, కలుపుగోలుతనంతో పనిపాటులు చేసుకొనిపోయేందుకు వీలైన వాతావరణాన్ని దేశంలో కల్పించడం ఇప్పటికో చాలా అవసరమై యున్నది. ఇటువంటి వాతావరణాన్ని కల్పించవలసినట్లే, రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ, మనిషినీ మనిషినీ పేరుపరిచేకులప్రతిబంధకాలను కుమ్మక్కిచ్చి భ్రాతృత్వ పరిచే శిక్షలను ఎదుర్కోవలసి వుంటుంది."

కాంగ్రెసు టికెట్లు దొరకని కారణంచేత, రాబోవు ఎన్నికలకు స్వతంత్రులుగా నిలిచిన స్థానిక కాంగ్రెసువాదులను కొందరినిసరించి ప్రస్తావిస్తూ, అట్టివారు విశాల దేశశ్రేయస్సును వదలి సంకుచితమైన స్వార్థంమీద నే ఎక్కువ దృష్టి పెట్టిన బాపతైనందున వారిని తాత్కాలికంగా అభిమానించలేమని పండిట్ నెహ్రూ చెప్పారు.

తుంగభద్ర ప్రాజెక్టును గురించి ప్రస్తావిస్తూ, అది పూర్తి అయితే రాయచూరు ప్రజలకు దానివల్ల చాలా మేలుకలుగగలదని నెహ్రూ చెప్పారు. కాని, యీ ప్రాజెక్టు ప్రజలు ప్రభుత్వానికి బాగా తోడ్పడి, తమలో తాము కూడ ఐకమత్యి సహకారాలతో వ్యవహరించినప్పుడే జయప్రదమయ్యేది." అనికూడా ఆయన అన్నారు.

సభాంతాన పండిట్ నెహ్రూకు 25 వేల రూ.ల నిధి ఒకటి సమర్పింపబడింది.

మధ్యాహ్నం 2గం.కు పండిట్ నెహ్రూ సపరివారంగా విమానమెక్కి బొరంగాబాదుకు బయల్దేరారు.

అందరూ అందరి మంచికోసం కృషి చేయాలి

రాయచూరు, డిసెంబరు 16: 'భారతమాత' అనే పదప్రయోగం ప్రత్యేకించి ఒక స్త్రీవ్యక్తినిగాని, అందమైన పడుచునుగాని సూచించేదిగాదనీ, చిన్న- పెద్ద, మగ- ఆడ, బాల- బాలిక అనే విచక్షణలేకుండా అన్ని జాతులకూ, అన్ని వర్గాలకూ, అన్ని సంప్రదాయాలకూ చెందిన భారతదేశ ప్రజలందరినీ సమష్టిగా అది సూచిస్తున్నదనీ పండిట్ నెహ్రూ నేటి బహిరంగసభలో వివరించారు.

"భారతమాతకు మనం 'జై' కొట్టినప్పుడు సర్వ సమస్తప్రజలూ మనం సుఖ శ్రేయస్సులు కోరుతున్నట్లు వాగ్దానం చేస్తున్నామన్నమాట. ప్రజలందరి భాగానూ పాటుపడడానికి ఇది మన నిర్ధారణ అన్నమాట. మీరూ, నేనూకూడా భారతమాతలోని భాగాలమే. కాబట్టి, మనమంతా మన అందరి మంచికి కృషి చేయాలి" అని నెహ్రూ విశదంగా వివరించారు.

బొరంగాబాదులో అఖండ స్వాగతం

బొరంగాబాదు, డిసెంబరు 16: రాయచూరునుంచి యివాళ సాయంత్రం యిక్కడికివచ్చేసిన కాంగ్రెసు అధ్యక్షులు నెహ్రూకువిమానాశ్రయం వద్ద అఖండమైన స్వాగతం యివ్వబడింది.

పండిట్ నెహ్రూ దర్శనానికని నేటిఉదయంనుంచీ మూలమూలల నుంచి వేలాదిజనం యిక్కడికి వచ్చి రోడ్లన్నీ టాక్సుమయంగా మూగిపోయారు.

బొరంగాబాదు పురజనుల పక్షాన జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మూణీ కృష్ణదేవ్ పండిట్ నెహ్రూకు స్వాగతపత్రం చదివి సమర్పించారు.

విమానాశ్రయంలో స్వాగతి, పరిచయాలన్నీ అయినతర్వాత పండిట్ నెహ్రూ జాతీయ జండాలతోనూ, పూలమాలలతోనూ బ్రహ్మాండంగా అలంకరింపబడిన, కప్పులేని కారుఎక్కి బహిరంగసభికై ఏర్పాటుచేసిన అంఖాస్ మైదానానికి వెళ్ళారు. దారిగుండా వేలకువేలజనం బారులు తీరి పండితుని దర్శనంచేసుకొని, తమ సంతోషాదరాలకు మౌనకంగా జయజయధ్వానాలతో వారి తోవరణాన్ని ముంచెత్తారు.

సభాస్థలిలో దాదాపుఒకటిన్నరలక్షమంది జనం సమావేశమైనారు. 27 వేల రూ.ల నిధి పండిట్ నెహ్రూకు సమర్పించబడింది.

నిధిని అందుకొని, ప్రజలకు చెప్పవలసిన మాటలన్నీ చెప్పిన పిమ్మట నెహ్రూ సపరివారంగా ఎల్లోరా గుహలు చూడడానికి వెళ్ళారు.

ఎన్నికల్లో జోక్యం కల్గించుకునే ప్రభుత్వోద్యోగులకు కఠిన శిక్షలు

అకోలాసభలో పండిట్ నెహ్రూ తీవ్రహెచ్చరిక

నాగపూర్, డిసెంబరు 17: కాం[illegible]లు దరివెళ్ళారు. విమానాశ్రయం[illegible]లు అధ్యక్షుడు నె[illegible] వెళ్ళిన దారిపొడు[illegible] నాగపూర్ మీ[illegible]పండిట్ నెహ్రూకి జై అని పెద్ద పెట్టున నినాదాలు చేశాయి.

[illegible] గంటలకు నాగపూర్ విమానాశ్రయానికి పదిముప్పావుకు రావలసింది 12½ గంటలకు వచ్చారు.

నాగపూర్ విమానాశ్రయంవద్ద పండిట్ నెహ్రూకు మధ్యప్రదేశ్ గవర్నరు మంగళదాస్ పక్వాసా, ప్రధాన మంత్రి శుక్ల, నాగపూర్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు ఎస్. ఎస్. కన్నమ్వార్ ప్రభృతులు స్వాగతమిచ్చారు. నెహ్రూకు మెడపట్టనన్ని పూలమాలలు వేశారు.

నెహ్రూ దర్శనం చేసుకోవడానికి విమానాశ్రయంవద్ద అంతు లేకుండా జనం గుమికూడారు. విమానాశ్రయం నుంచి నెహ్రూ తరావరి పండిట్ శుక్లా నివాసానికి తరలివెళ్ళారు. అక్కడ 15 నిమిషాలసేపు, నాగపూర్ ప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఉపన్యసించి, అటుపిమ్మట అక్కడనుంచి ప్రభుత్వభవనానికి [illegible] గంటలకు అకోలాలో, లక్షమంది జనులతో కూడిన ఒక బ్రహ్మాండమైన సమావేశంలో ఉపన్యసిస్తూ, "మతి సంస్థలు సంస్కృతి పేరుతోను మతం పేరుతోను ప్రజలను వంచించి దేశానికి చెప్పనలవికాని హాని కలిగిస్తున్నాయనీ, ఎవరెన్ని చెప్పినా ఈ మతి సంస్థలను తాను గర్హించక మానవనీ," ఉద్ఘాటించాడు. పండిట్ నెహ్రూ ఉపన్యసిస్తున్నంతసేపూ, ఇందు మించు ఆయన ఉచ్చరించిన ప్రతిపదానికీ జనం యుక్తకంఠంతో హర్షధ్వానాలు చేశారు. నెహ్రూ తన ఉపన్యాసంలో యింకా ఇలా చెప్పారు:-ద్వారకా ప్రసాద్ మిశ్రగారి విషయమై ముఖ్యంగా ఈ రాష్ట్రప్రజలకు నేనొక హెచ్చరిక చేయగోరుతున్నాను. ఎన్నికలలో పోటీ చేయడానికీ, ఎన్నికలప్రచారం సాగించుకోడానికీ మిశ్రగారికి పూర్తి హక్కు వుంది. కానైతే ఈ పోటీ చేయడానికి కూడా ఒకపద్ధతి వుంది; ఎన్నికలప్రచారంలో సుర్యాద బొంచిత్యమూ లుప్తమై పోకూడదు" అని హెచ్చరించారు.

2వ పేజీ చూడుడు

Want
WATER?
వ్యవసాయము, పశువులు, నిత్యావసరములు, ఫ్యాక్టరీలు మొదలగువాని నీటి ఏర్పాట్లకు
కొనవలసినది ఒక MYERS
AUTOMATIC
ELECTRIC PUMP
సోల్ ఏజంట్లు:
వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు లిమిటెడ్,
23-24, సెకండ్ లైన్ బీచి, మద్రాసు.

చిత్తూరుజిల్లాలో సాతులు త్రప్పకానికి రు. 5 లక్షలు మంజూరు

పరిస్థితుల పరిశీలనకు రివెన్యూ బోర్డు సభ్యుని పర్యటన

మదరాసు, డిసెంబరు 17: వర్షాలు లేకపోవడం చేత చిత్తూరుజిల్లాలో కాళహస్తి తాలూకా తప్పతతి మ్మా ప్రాంతాలలో పంటలకు కావలసినంత నీరు లేక పంటల స్థితి కొంతవరకు హీనంగానే నున్నట్లు రివిన్యూబోర్డుకు అందిన సమాచారం తెలుపుతోంది. ఆ జిల్లా పరిస్థితులను స్వయంగా తనిఖీచేసి అవసరమైన సహాయ్య చర్యలను సూచించటానికి రివిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ వి. ఎక్, కుడ్వాగారు లక్కడికి వెళ్లియున్నారు.

పంటలులేని ప్రాంతాలలో బాధపడుతున్న కర్షక జనానికి యిదివరకు ఋణాల రూపంలో సహాయ్య మొసగేందుకు ప్రభుత్వం గ్రాంటుచేసిన రూ. 2 లక్షలుగాక జిల్లాలో సుమారు 4000 బావులు త్రివ్వటానికి రూ. 5 లక్షలు గ్రాంటు చేయబడింది. ఈ బావులు త్రివ్వేపని చురుకుగా సాగకున్నది. ఇప్పటికి 85 బావులు మాత్రమే నిర్మాణమైనది. ఇదిగాక రోడ్లనిర్మాణ కార్యములకు రూ. 2 లక్షలు గ్రాంటు నొసగబడుతుంది. ఈ చిత్తూరుజిల్లాలో పంటలు నష్టమైనప్పటికీ జిల్లాలో ఆహారసప్లయి స్థితి అంతప్రమాదకరంగా లేదు. డిసెంబరు 18 వ

[క్షామ పరిస్థితినిగురించి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వివరాలు 8 వ పేజీలో ప్రకటింపబడినవి.]

లేదీనాటికి యీ జిల్లాలో కేవలం ప్రాంతంలోను కేవలంలేని ప్రాంతాలలో సయితము రెండువారాలకు సరిపోయే బియ్యం సప్లయి 890 టన్నులు ఉండింది. గోధుములు మైలో జొన్నలు వగైరా 45 రోజులకు సరిపోగల సరుకు ఉండింది.

కడపజిల్లా పరిస్థితి పైజిల్లాకంటె కొంతి నయంగా నున్నట్లు బోర్డుకు సమాచారం అందింది. జమ్ములమడుగు పులివెందుల తాలూకాలలో తప్ప తతిమ్మా ప్రాంతాలలో పంటలస్థితి బాగా నేఉంది.

ఈ జిల్లాకూడా ఆహారసప్లయిస్థితి అందోళనకరముగా లేదని యిక్కడి సయితం బియ్యం రెండువారాల సప్లయి ఉందని గోధుములు మైలో వగైరా 3 వారాల సప్లయి ఉందని అధికారులు తెలుపుతున్నారు.

తాడేపల్లిగూడెంలో ప్రస్తుతం యుండే 202700 టన్నుల బియ్యం నిలవనుండి డిసెంబరు కోటాక్రింద కడపకు యింకా 800 టన్నులు చిత్తూరుకు 250 టన్నులు సప్లయి కావలసియున్నది- చిత్తూరుజిల్లాలో గతి వారం ఆహారధాన్యాల సప్లయిస్థితి హీనంగా నున్నదని వార్తరావడంతోనే మదరాసు నిలవలనుండి 500 టన్నుల బియ్యం పంపబడింది. పై విషయములు బట్టి చిత్తూరు కడపజిల్లాల ఆహారస్థితి విశేషంగా బాగాగాని ప్రమాదకరంగా గాని లేదని అధికారుల అభిప్రాయమైయున్నది.

గోధుముల నిలవ రాష్ట్రంలో దాదాపు 40500 టన్నులు ఉన్నాయని, జిల్లా ప్రాంతాలలో గోధుముల ధర యెక్కువగా నుండే కారణంచేతనో లేక ప్రస్తుతం యితర ధాన్యాలు ప్రజలకు సులభంగా దొరుకుచుండుట వలనో గత ప్రధాన మొత్తంమీదికి గోధుముల కొనుగోలు వారానికి 3900 టన్నులకు తగ్గిపోయింది. ఈవిధముగా గోధుములు తక్కువగా కొనిలే ప్రస్తుతం ఉండే పరుకు క్షీణించి పోకుండా విశేషకాలం ఆపేటి నిలవయుండజాలదని అధికారులు భయపడుతున్నారు. అందువల్ల దక్షిణ కనరా జిల్లాకలెక్టరు మరో జిల్లా కలెక్టరుకు ఆ జిల్లాలో ప్రజలు కోరేపక్షంలో 12 బోన్సుల

(2-వ పేజీ చూడుడు)

బ్రిటన్ - ఈజిప్టు తగాదాలో అమెరికా మధ్యవర్తిత్వం

సైనికుల హత్యపై కైరోకు బ్రిటన్ అధిక్షేపణ

కైరో, డిసెంబరు 16: లండను లోనున్న యీజిప్టు రాయబారి ఉమరు పాషాను అచటినుండి వచ్చి వేయవలసినదిగా గత మంగళవారము యీజిప్టు ప్రభుత్వం ఉత్తరువు చేసింది. అప్పట్నుంచి ఇప్పటివరకు బ్రిటనుకు ఈజిప్టుకు మధ్య ఏర్పడిన వ్యవహార పరిస్థితులను పరిశీలించే నిమిత్తం యీజిప్టు మంత్రివర్గం నేడు సమావేశమైంది. ఈజిప్టు తాత్కాలిక విదేశాంగమంత్రి ఇబ్రహీంపరగ్ పాషా యీజిప్టులోని అమెరికను రాయబారి ఎఫర్సను కాఫెరీతో గత 10 దినములనుంచి సంభాషణలు జరుపుతున్నారు. నిన్న కూడా వీరిద్దరిమధ్య సంప్రతింపులు జరిగినవి. ఇంగ్లాండుకు యీజిప్టుకు మధ్య ఏర్పడిన సంఘర్షణను పరిష్కరించడానికి వీలైన సాధన విధానము లేవైనా ఉన్నవేమో పరిశీలించుటకు అమెరికను రాయబారి ప్రయత్నిస్తున్నాడు. ఆయనతో జరిగిన సంభాషణల వివరములను నేడు ఈజిప్టు మంత్రివర్గ సమావేశంలో యీజిప్టు విదేశాంగ మంత్రి నివేదించాడు.

సూయజు కాల్వవద్ద సంఘర్షణలు

కైరో, డిసెంబరు 16: ఇస్మీనియానుంచి కైరోనగరానికి పోయే విద్యుచ్ఛక్తి తీగెను ఎవరో తెగ్గొట్టివేసినందున దానిని తినిఖీ చేయుటకై బ్రిటిష్ గస్తీదళముకటి సాయుధ మోటారులారీలో అచటికి వెళ్లెను. దానిమీద యీజిప్టుభటులు తుపాకులు కాల్చారు. అందుచేత తిరిగి బ్రిటిష్ సైనికులు చిన్నఫిరంగులు పేల్చారు. ఈ సంఘర్షణలో ఇద్దరు యీజిప్టీయులు మరణించారు. బ్రిటిష్ వారిలో ఎవ్వరూ గాయపడలేదు. సూయజు కాల్వ ప్రాంతంలో నేడు యీ సంఘర్షణ తప్ప యింకేమీ విశేషంలేదు.

బ్రిటిష్ సైనికుల హత్యపై ఈజిప్టు ప్రభుత్వానికి అధిక్షేపణ

కైరో, డిసెంబరు 16: సూయజు కాల్వవద్దఇస్మీనియాలో నవంబరు 18వ తేదీని కొందరు బ్రిటిషు సైనికులను యీజిప్టు పోలీసులను బుద్ధిపూర్వకంగా హత్యచేశారని నేరారోపణ చేస్తూ బ్రిటిషుప్రభుత్వం నొడొక లేఖను యీజిప్టు ప్రభుత్వానికి అందజేసింది. ఈజిప్టులోనున్న బ్రిటిషు రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్సనుగారు యీ లేఖను యీజిప్టు ప్రభుత్వానికి స్వయంగా అందజేశారు. ఈ విషయమై ప్రస్తావిస్తూ నవంబరు 24 న ఒక లేఖ వ్రాయబడెను. అందులోని అంశములను అనుసరించే తిరిగి యీ ఉత్తరం వ్రాయబడింది. "ఈ విధంగా యీజిప్టు రక్షక దళములోని వారు బ్రిటిషు సైనికులను

(2 వ పేజీ చూడుడు)

అమెరికాలో శీతవాతం: 102 మంది మరణం

షికాగో, డిసెంబరు 16 అమెరికాలో చలివల్ల, హిమపాతంవల్ల గడచిన కొద్ది రోజుల్లో అధమం 102మంది అయినా మరణించినట్లుగా తెలియవచ్చింది.

కొరియా యుద్ధవిరమణ చర్చల్లో ప్రతిష్టంభన

టోకియో, డిసెంబరు 17: కమ్యూనిస్టు ప్రతినిధులు, సమితి ప్రతినిధులు తిరిగి ఈరోజున పాన్‌ముంజాన్‌లో సమావేశమైనారు. యుద్ధఖైదీల మార్పు సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభన ఇంకా తొలగలేదనీ, యుద్ధఖైదీల వివరాలు తెలియపరచటానికి కమ్యూనిస్టులు ఇంకా నిరాకరిస్తున్నారనీ సమితిప్రతినిధి రియర్ అడ్మిరల్ లిమ్బీ చెప్పారు. కమ్యూనిస్టులు ఆ వివరాలను అందచేసే వరకు సంభాషణలు కొనసాగడం సాధ్యంకాదని సమితి ప్రతినిధులు నిన్న స్పష్టంగా చెప్పారు.

యుద్ధ విరమణసంధి జరిగినతరువాతి పరిహద్దులకు ఉత్తరంగాఉన్న ద్వీపాలలోని ఆక్రమణ సైన్యాలను ఉపసంహరించడానికి సమితి ప్రతినిధులు ఇటీవల తమ అంగీకారం తెలియపరిచారు. దానిని సమాధానపూర్వకమైన ప్రతిపాదనగా పరిగణించడానికి కమ్యూనిస్టులు నిరాకరించారని బ్రిగేడీర్ జనరల్ నక్కాల్స్ ప్రకటించారు. కొరియాలోని సమితి బందీల మార్పు విషయంలో కూడా ఉభయ పక్షాల వైఖరిలో ఎట్టి మార్పూ లేదు.

ఒక ఉత్తరకొరియన్ బాలిక ఈరోజున సమితి సైనిక శ్రేణి చేరుకుని, సమితి సైనికులకు క్రిస్మస్ కార్డులు అందచేసినది. యుద్ధం విరమించుకొని తమతో చేరమని కమ్యూనిస్టులు వాటిలో సమితి సైనికులను ఉద్బోధించారు.

బ్రిటిష్ డెస్ట్రాయర్ 'కాన్‌స్టెన్స్' శితిష్ణి కొట్టులుజరిపి, హాంకనది ముఖద్వారంవద్ద ఉన్న కమ్యూనిస్టు శితిష్ణి స్థావరాన్ని విధ్వంసం చేసినది.

భారత ఆంబులెన్సు దళం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: భారతసదాతి బలానికి చెందిన ఆంబులెన్సు దళం ఒకటి వచ్చేవారం ఇండియా నుండి కొరియాకు బయలు దేరుతున్నది. ప్రస్తుతం సమితిబలాలతో కలసి కొరియాలో యుద్ధంలో పాల్గొంటున్న 60 వ భారతి ఆంబులెన్సుదళం స్థానంలో ఈ దళం కొరియాలో పని చేస్తుంది. ఇండియానుంచి తిరిగివచ్చే 60 వ ఆంబులెన్సు దళం కొరియాలో అసమానసేవ చేసినందుకు అమెరికా సైన్యాధికారుల మన్నన పొందినది. కొత్తి దళంలో 112 మంది ఉన్నారు.

ఆస్లో, డిసెంబరు 16: కొరియాలో యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘం ఏర్పాటైతే, అందులో పాల్గొనడానికి తమ కేమీ అభ్యంతరం లేదని నార్వే ప్రభుత్వం అమెరికా కీలక సమాధానమిచ్చింది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధీనప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేయండి

వివాదగ్రస్త విషయాలను నిదానంమీద పరిష్కరించవచ్చని నెహ్రూకుస్వామీసీతారాంసూచన

గుంటూరు, డిసెంబరు 17: "ఆంధ్రరాష్ట్రనిర్మాణానికి గల అడ్డంకులన్నీ అవలకు నెట్టివేసి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధీన మందున్న నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించడం కాంగ్రెసు యొక్క, ప్రభుత్వం యొక్క విద్యుక్తధర్మం. మద్రాసుభవిష్యత్తులాంటి వివాదగ్రస్త సమస్యలను, తరువాతి, మధ్యవర్తి సంఘంద్వారగాని, సరిహద్దు నిర్ణయసంఘం ద్వారాగాని, ఉచితమైన యింకే పద్ధతి ద్వారగాని పరిష్కరించుకోవచ్చు." అని స్వామీ సీతారాం, భారత ప్రధాని నెహ్రూకు వ్రాసిన బహిరంగ లేఖలో అర్థించారు.

లేఖ పూర్తిపాఠం

ఆత్మస్వరూపా,

కాంగ్రెసులో గాని ప్రభుత్వంలో గాని నాకే పదవులు లేవు, నాకే స్థిర దర్శాన్ని శూరుడలేదు. నేను కాంగ్రెసులో ఒక ప్రాథమిక సభ్యుణ్ణి. భారతి యూనియనులో ఒక సామాన్య ఓటరును మాత్రమే. అట్టడుగున ఉన్న ఒక వ్యక్తి వద్దనుంచి అత్యున్నత స్థానమందున మరొక వ్యక్తికి లేఖ రాయడంలో ఆశ్చర్యమే మీరేలేదు. కారణం ఒక కట్టడం యొక్క బరువు భారాలన్నీ అట్టడుగున ఉన్న పునాదిపైన ఆధారపడి ఉంటాయి. ఆ సౌధం యొక్క గట్టితనాన్ని శాశ్వతత్వాన్ని పునాదే నిర్ణయిస్తుంది. కాబట్టి నాయీ లేఖకు సాకల్యంగా విచారింప బడవలసిన అర్హత ఉన్నది. అదిగాక నేను సన్యాసిని. వయస్సులో పెద్దవాణ్ని. దేశానికి, భగవంతునికి చిరకాలంగా సేవ చేస్తున్న వాణ్ని. కాబట్టి నాయీ లేఖ సాంగంగా చదివి అందలి అంశాలను బాగా యోచించి, తగిన చర్య తీసుకోవాలని కోరెదను. నాకువున్నది.

సర్వోదయ సిద్ధాంతానికి నేను అంకితమైనాను, ఆంధ్ర రాష్ట్ర సాధనకు కృషి చేస్తానని పనిత ప్రమాణం స్వీకరించి ఉన్నాను. అందుకు అవసరమైతే ప్రాణ త్యాగం చేయడానికి గూడా నేను సంసిద్ధుణ్ణి ఉన్నాను. కాబట్టి మీరు అధినేతగా ఉన్న ప్రభుత్వం నానుండి యింత పెద్ద మూల్యాన్ని రాబట్టుకోవలసుంటుగాక. ఆంధ్రప్రజా హృదయాలను నేను తరచి చూచాను. వారి హృదయాంతరాళంలో, సత్వర ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ వాంఛ ఎంత ప్రగాఢంగా ఉన్నదీ, నేను చూడగలిగాను. ప్రస్తుతానికి కనీసం ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి అనుకూలంగా ప్రభుత్వం తన విధానాన్ని ప్రకటించాలని వారు కోరుతున్నారు. ఆలస్యం విపత్తుకు దారి తీస్తుంది. ఆంధ్ర రాష్ట్రనిర్మాణం విషయంలో అక్రమమైనటి అడ్డంకులన్నింటినీ, అవల నెట్టివేసి, మద్రాసు భవిష్యత్తులాంటి వివాద గ్రస్త సమస్యలను, మధ్యవర్తి సంఘాని కో లేక సరిహద్దు నిర్ణయ సంఘానికో, లేక మరేదో ఉచితమైన మరియే పద్ధతిద్వారానో పరిష్కరించడానికి వదలివేసి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధీనమందున్న నిర్వివాది ప్రాంతాలతో తక్షణం ఆంధ్రరాష్ట్రాన్ని నిర్మించడం, కాంగ్రెసుకూ, ప్రభుత్వానికీ (ప్రస్తుతం యీ రెంటికీ మీరే అధినేతలు) విధ్యుక్తధర్మం. అలా నిర్మింపబడిన కొత్తరాష్ట్రం సర్వోదయ రాష్ట్రంగా అభివృద్ధి పొందడానికి తగిన ప్రోత్సాహము సహాయమూ యివ్వాలి.

ప్రజాస్వామ్య విశిష్టలక్షణం మీలో సహజసిద్ధంగా ఉన్నది.

ఈ సహజ స్వభావంవల్లనే, యింతకుపూర్వం, కాంగ్రెసు అధ్యక్షుడ పదవిని స్వీకరించాలని పట్టిడిచేసినా మీరు నిరాకరించారు. [illegible] నేను చాలా హర్షించాను. [illegible] ఆనాడు నిరాకరించిన కాంగ్రెసు అధ్యక్షుడ పదవి నే తరువాత మీరు మళ్ళీ స్వీకరించడంచూచి మాడక్తిపోయాను. బ్రహ్మాండమైన పలుకుబడిగల స్థానాలని ఉన్నతి పదవులు, ప్రభుత్వ[illegible] సమైక్యం కావడం ఫాసిజం, నాజీజం సోవియటిజం, యిలాంటివాటి ప్రాదుర్భవానికి దారితీసింది. వాలా భావించేవారంతా, మీరు, ఆ రెండు పదవులలో యే ఒకట్టైనా వదలివస్తే చాలా సంతోషిస్తారు. ఆ పని ఎంత త్వరగా చేస్తే అంత మంచిది. అధికారులు, లేదా కాంగ్రెసు వారలు అక్రమంగా కల్పించు కొంటున్న జోక్యంనుండి ఓటరును కాపాడ వలెనని మీకు నా విజ్ఞప్తి.

"ఈ ప్రాంతంలో ప్రచారం యీ రకంగా సాగుతూంది: "నెహ్రూ చాలా గొప్ప నాయకుడు. ఆయన సేవ దేశానికి అవసరం. కాబట్టి కాంగ్రెసుకు ఎవర్ని అభ్యర్థిగా నిలబెట్టినా ఓటరు ఎన్నుకోవాలి" అందులో మొదటి రెండు వాక్యాలు సక్రమంగానే ఉన్నాయి. కాని జోక్యం కల్గించుకోవడం మాత్రం చాలా తప్పు. దేశానికి అరిష్టం తెచ్చిపెట్టే వాని ఓటరును బాగా తెలిసి ఉన్నప్పటికీ, అతి నన్ను ఎన్నుకోవాలని ప్రోత్సహించడం తగదు. ఇలాంటి వ్యామోహానికి ఓటరు బలియైపోతే, అలా ఎన్నికైన అభ్యర్థి దోషంలో ఓటరు గూడా పాలు పంచుకొంటాడు. అది [illegible] ద్రోహంగూడా కాగలదు. పార్టీ టికెట్లతో నిమిత్తం లేకుండా, ఉత్తమోత్తమ న్యాయకర్తనుడు అయిన అభ్యర్థిని ఎన్నుకోగల అవకాశం ఓటరుకు ఉండాలి.

(2 వ పేజీ చూడుడు)

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్‌వారి
దశమూలారిష్ట
టానిక్కు నరములకు బలమునిచ్చును.
నరముల బలహీనతను తొలగించి, క్షేమలను క్రమపరచును.
దేహమునకు పెదవుకు పుష్టి నిచ్చును. మంచి జవసత్వములను చేకూర్చి జీవితి సౌఖ్య మనుభవింపజేయును.
Kaviraj N. N. SEN & Co. Ltd.,
18/1 & 19, Lower Chitpore Road,
CALCUTTA - 1.

గంటల పంచాంగం

ఖర సం॥ మార్గశీర్ష బ॥ పంచమి
1951 సం॥ డిసెంబరు 18 మంగళవారం
సుం॥ పంచమి రా 3-40 ఆశ్రే రా 9-34
వర్జ్యం ప 8-57 ల 10-45 కు.
బ॥ షష్ఠి డిసెంబరు 19 బుధవారం
బు॥ షష్ఠి తె 5-52 మఖ రా 12-18
వర్జ్యం ప 10-57 ల 12-44 కు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యెవరించిన వరివలి,
యు ప్రియము తన మనంబున కగు ఆ
నొరులంకు నవిపేయుటకు పరాయణము
పరమదర్మవశముల కెంన్ (మహాభారతము)

ఖర సం॥ మార్గశీర్ష బ॥ పంచమి
మంగళ వారం

విదేశాంగవిధానం—౨

నెహ్రూ అనుసరిస్తున్న విధానం కేవలం తాటస్థ్యవైఖరి మాత్రమే నని, అదొకవిధానం కాజాలదని, కాంగ్రెసేతర పక్షాలవారందరూ విమర్శిస్తున్నారు. అటు అట్లాంటిక్ కూటమిలోనూ, ఇటు కమ్యూనిస్టు కూటములోనూ చేరక ప్రతి సమస్యనూ నిష్పాక్షికంగా పరిశీలించి స్వతంత్రంగా వ్యవహరించడం భారత ప్రభుత్వవిధానం అని పండిట్ నెహ్రూ అనేక పర్యాయములు విస్పష్టంచేశారు. ఆ విధంగానే క్రిందటి నాలుగు సంవత్సరాలుగా సమితి సమావేశాల్లో భారత ప్రతినిధివర్గం వ్యవహరిస్తూ వచ్చింది. కమ్యూనిస్టు చైనాకు సమితిలో సభ్యత్వం ఇవ్వాలనీ, పోర్చుగల్‌కు సభ్యత్వం ఇవ్వరాదనీ భారతప్రభుత్వం ప్రకటిస్తూ వుండటం అయా సమస్యల స్వరూప స్వభావాలను గ్రహించి గనుకనె, దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం పండిట్ నెహ్రూ ఐక్యరాజ్య సమితి సర్వసభ్యసమావేశంలో భారత ప్రభుత్వ వైదేశిక విధానాన్ని విస్పష్టంగానూ, అసందిగ్ధంగానూ ప్రకటించారు. డాక్టర్ లోహియా కోరినట్లు కమ్యూనిజం, కేపిటలిజంలను అదువులో వుంచి శాంతిని కాపాడేందుకు తృతీయ శక్తిని సృష్టించాలనే పండిట్ నెహ్రూ క్రిందటి నాలుగు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు. అయితే ఆ తృతీయశక్తి మిగతా రెండు శక్తులను వదలి వాటితో సంబంధం లేకుండా వుండేది అయితే అందువల్ల ఎవ్వరికీ ఏమీ ప్రయోజనం వుండదని పండిట్ నెహ్రూ విశ్వాసం. ఐక్యరాజ్యసమితే అట్టి తృతీయ శక్తిగా వుండగలదని, ఆ శక్తిని సమితి పొందకలిగేటట్లు చేయడమే స్వతంత్ర రాజ్యాల విధి అనీ ప్రధాన మంత్రి సమితి సమావేశంలో స్పష్టం చేశారు. సోషలిస్టులు లక్షిస్తున్న ప్రపంచ ప్రభుత్వంకూడా సమితిని బలపరచడం ద్వారానే సాధ్యం.

కనుకనే కాశ్మీరు విషయంలోనూ, భారత పాకిస్తాన్ తగాదాల విషయంలోనూ సమితి పక్షపాత దృష్టితో వ్యవహరిస్తున్నప్పటికీ, సమితి సైనిక పరిశీలకుడు డెల్వాయ్ పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహారం చేసినట్లు ఋజువుఅయినా పండిట్ నెహ్రూ సమితినుండి వైదొలగడంగురించి ఆలోచించనైనా ఆలోచించలేదు. సమితి ప్రపంచ ప్రజలకు ప్రాతినిధ్యం వహించి, ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమస్యల పరిష్కారానికి ఏలుగా వైదేశిక విధానాన్ని నిర్ణయించుకుంటే బ్రిటన్‌లో కార్మికపక్ష ప్రభుత్వం మాదిరే మన దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమూ అమెరికా సహకారాన్ని వివరించిన వెంటనే పదభ్రష్టంకాకతప్పదు. దేశ సర్వతోముఖ, సమగ్ర అభివృద్ధికి ఇతర దేశాల ఆర్థిక సహాయం కంటే మన ఆర్థిక సంపదను సద్వినియోగం చేసుకోవడానికి అవసరమైన శాంతి పరిస్థితి అత్యంతావశ్యకమని పండిట్ నెహ్రూ గాఢ, అచంచల విశ్వాసం. అది సరిగాదని డాక్టర్ లోహియా అయినా అనలేరు.

"వర్తమాన సమస్యల పరిష్కారం, ప్రసంగాలవల్ల, అధిక సంఖ్యాకుల ఆమోద ప్రకటనల వల్లగాదు. ఉక్కు, రక్తములే నికి సాధికారంగా వ్యవహరించాలనే గాంధిజీ సూచించారు. అదే మార్గాన్ని పండిట్ నెహ్రూ అనుసరిస్తున్నారు. సర్వోదయ కార్యక్రమాన్ని ఒక్క భారతదేశానికే గాక, యావత్ప్రపంచానికీ విస్తృతం చేయడానికి ఇదొక్కటే మార్గమని గాంధిజీ విశ్వాసం. సర్వోదయ కార్యక్రమంలో అచంచల విశ్వాసాన్ని ప్రకటిస్తున్న సోషలిస్టుపార్టీకి అదే సిద్ధాంతంపై ఆధారపడివున్న నెహ్రూ వైదేశిక విధానం తృప్తికరంగా లేకపోవడం ఆశ్చర్యకరంగా వుంది.

అయినా భారతదేశం "ఆంగ్లో - అమెరికను" కూటమిలో చేరాలని వాదించే డాక్టర్ అంబేద్కర్‌తో చేరి పోగల సోషలిస్టుపార్టీ, నెహ్రూ వైదేశిక విధానాన్ని విమర్శించడం బట్టి వీరికి ఒక దేశం వైదేశిక, దేశాంగ విధానాలు పరస్పర అభీష్టములనే సామాన్య విషయం కూడా గ్రహింపుకు రాలేదనే భావం పవలసి వస్తుంది.

కాకపోతే అంబేద్కర్‌గారి వైదేశిక విధానాన్ని తిరస్కరిస్తూ వారి నిమ్నజాతి ఫెడరేషను దేశాంగ విధానాన్ని మాత్రం అంగీకరింపగలగడం, ఎన్నికావసర పరిస్థితుల్లో అయినా, సోషలిస్టు పార్టీకి ఎలా సాధ్యం?

డాక్టర్ లోహియా క్రిందటి గురువారం నగర సభలో చేసిన సుదీర్ఘ ప్రసంగంలో పండిట్ నెహ్రూ వైదేశిక విధానాన్ని పైన వివరించిన విధంగా విమర్శించి, అసలు విదేశాంగ విధానం ఎలా వుండాలో వివరించారు. వారి వివర్లను పరిశీలిస్తే వీరు వైదేశిక విధానానికి వేరొక అర్థాన్ని కల్పిస్తున్నారా అనే అనుమానం కలుగుతుంది. జాన్ బ్రైట్ 1858 వ సంవత్సరంలో "ఎన్నుల విధింపు విధానం దేశ విదేశాంగ విధానంపై ఆధారపడి వుంటుంది" అన్నారు. ఇది నిత్యసత్యం. "మన వైదేశిక విధానం ప్రధానంగా దేశ రక్షణ, ఆర్థిక శ్రేయస్సు, శాంతి సంరక్షణల ననుసరించి నిర్ణయమౌతూ వుంటుంది" అని అమెరికా విదేశాంగశాఖ 1947లో అసందిగ్ధంగా ప్రకటించింది. ఆ సందర్భంలోనే "వైదేశిక విధానాలు క్రమంగా రూపొందుతవి" అని కూడా అమెరికా విదేశాంగశాఖ వెల్లడించింది. ఆ దృష్ట్యా చూస్తే భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొంది అయిదేళ్ళయినా కాలేదు. దేశ ఆర్థిక సమస్యలు ఎన్నో అపరిష్కారంగా వుండిపోయినవి. డాక్టర్ లోహియా సలహా ననుసరించి ఈ ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఏలుగా వైదేశిక విధానాన్ని నిర్ణయించుకుంటే బ్రిటన్‌లో కార్మికపక్ష ప్రభుత్వం మాదిరే మన దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమూ అమెరికా సహకారాన్ని వివరించిన వెంటనే పదభ్రష్టంకాకతప్పదు. దేశ సర్వతోముఖ, సమగ్ర అభివృద్ధికి ఇతర దేశాల ఆర్థిక సహాయం కంటే మన ఆర్థిక సంపదను సద్వినియోగం చేసుకోవడానికి అవసరమైన శాంతి పరిస్థితి అత్యంతావశ్యకమని పండిట్ నెహ్రూ గాఢ, అచంచల విశ్వాసం. అది సరిగాదని డాక్టర్ లోహియా అయినా అనలేరు.

"వర్తమాన సమస్యల పరిష్కారం, ప్రసంగాలవల్ల, అధిక సంఖ్యాకుల ఆమోద ప్రకటనల వల్లగాదు. ఉక్కు, రక్తములే ప్రధాన వర్తమాన సమస్యలను పరిష్కరించగలవు" అని బిస్మార్క్ భావించినట్లు భావించగల రోజులు గతించినవి. ఈ సత్యాన్ని పండిట్ నెహ్రూ గ్రహించినంతగా మరే రాజకీయవేత్తా గ్రహించలేదు. ఈ విషయాన్ని ఋజువు చేయడానికి రష్యా, పశ్చిమ రాజ్యాల ఆయుధోత్పత్తి కార్యక్రమాలే నిదర్శనం. బిస్మార్కు సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న ఈ రాజకీయ వేత్తలను గురించి ఆనాటి జర్మన్ తాత్వికుడు చెప్పినట్లే చెప్పవలసివస్తుంది: "బిస్మార్కు జర్మనీని అఖండరాజ్యంగా తీర్చిదిద్దాడు. గాని జర్మనులను మాత్రం అల్పులుగా చేశాడు." రష్యా, పశ్చిమ రాజ్యాల అయుధోత్పత్తి కార్యక్రమాల ఫలితం ఇందుకు భిన్నంగా వుండిదు.

డా॥ లోహియా సూచనను అనుసరించి పండిట్ నెహ్రూ "నేనొక తృతీయ తటస్థవర్గాన్ని నిర్మింప బోతున్నాను." అని ప్రకటించింతమాత్రాన ఆ కూటమి ఏర్పడదు. బర్మా, సింహళము, మలయాలోని భారతీయుల సమస్య న్యాయంగా పరిష్కారం కావాలని పట్టుబడుతూ. ఆ దేశాల ఆర్థికసమస్యలతో మిళితమై ఉన్న ఈ సమస్యను ప్రధానంగా పేర్కొంటూ ఆ దేశాలతో మైత్రీ ఒడంబడికలు చేసుకోవడం ఎలాసాధ్యం అవుతుందో తెలియదు. విదేశాంగ విధానం వాస్తవిక పరిస్థితులకు అతీతంగా ఉండజాలదని సోషలిస్టు నాయకుడైనా అంగీకరింపక తప్పదు. దారిద్ర్యాన్ని నిర్మూలించితే ఆసియాలో ఒక నూతన పరిణామం ఏర్పడుతుందని డా॥ లోహియా వచించుచున్నారు. పండిట్ నెహ్రూ విదేశాంగ విధానం అట్టి పరిణామానికి దోహదంచేస్తున్నదని గ్రహించడానికి విశేష ప్రతిభ అవసరంలేదు. టిబెట్‌లో కమ్యూనిస్టు సైనిక ప్రదర్శనాన్ని నివారించి, నేపాల్‌లో నిరంకుశ ప్రభుత్వ విధానాన్ని అంతమొందించి, కాశ్మీరులో యుద్ధవిరమణను సాధించి, బర్మాలో కమ్యూనిస్టు విజృంభణను అరికట్టి భారత దేశం శాంతి సంరక్షణకు ఎంతదోహదం చేసిందో గ్రహిస్తే నెహ్రూ వైదేశిక విధానవిశిష్టతబోధపడుతుంది. జాతీయజీవనం వైదేశిక విధానంలో అంతర్భాగమని అంగీకరిస్తూ కూడా లోహియా గారు ఆ వైదేశిక విధానం జాతీయాపేక్షలను సాధించికొంత వరకుమంచి దేనని అంటున్నారు. అట్టి వైదేశిక విధాన ఫలితాలేమో బ్రిటిష్ కార్మిక పక్షానికి ఈ సంవత్సరం అనుభవానికి వచ్చినవి. పండిట్ నెహ్రూ అలాంటి పొరపాట్లు చేయలేదనే సోషలిస్టు నాయకుడు డాక్టర్ లోహియా విమర్శ! క్రమంగా డాక్టర్ లోహియా కూడా సోషలిస్టులు ఆశించే తృతీయసక్తి స్థాపన పండిట్ నెహ్రూ అనుసరించే విధానాన్ని అనుసరించడం వల్లనే సాధ్యం అని గ్రహించగలరు.

పోలింగురోజులలో ఫలహార సమయమున విరామము

న్యూఢిల్లీ, డిసెంబరు 16: పోలింగు రోజులలో ఫలహార సమయమున పోలింగు ఆపడానికి కొన్ని రాష్ట్రాలలో యేర్పాట్లుజరిగాయి. విరామసమయంలో వోట్లుపుచ్చుకోక పోయినా పోలింగుస్టేషనులు తెరిచే వుంటాయి. పోలీసు కాపలా యథాప్రకారంగా ఉంటుంది. ఖ్యాతిగల ఒక అధికారి ఒకడు పోలింగుస్టేషన్లు కనిపెట్టుకుని వుంటాడు. అక్రమాలేవీ జరగకుండా చూడడానికి అభ్యర్థులుతమ ఏజంట్లలో ఒకణ్ణి అచ్చట నియమించ వచ్చును. ఇట్టియేర్పాట్లుచేసిన రాష్ట్రాల్లో మద్రాసు, మైసూరు, తిరువాన్కూర్ కొచ్చిన్ వున్నాయి.

ఎన్నికల రోజువారీ ఫలితాలు

	కాంగ్రెస్	సోషలిస్టు	ప్రజాపార్టీ	జనసంఘం	కృషికార్	షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్	స్వతంత్రులు	ఇతర పార్టీలు	మొత్తం
పార్లమెంటు									
ప్రజాప్రతినిధులసభ	10	...	...	...	...	...	3	...	13
అసెంబ్లీలు									
మద్రాసు	3	1	...	...	2	...	1	...	7
హైదరాబాద్	4	...	...	...	...	...	...	...	4
మైసూరు	3	...	...	...	...	...	...	...	3
ఒరిస్సా	5	...	...	...	...	...	...	...	5
మధ్యప్రదేశ్	3	...	...	...	...	...	4	...	7
ఉత్తరప్రదేశ్	...	...	...	...	...	...	...	...	...
వింధ్యప్రదేశ్	...	...	...	...	...	...	...	1	1
హిమాచల్ ప్రదేశ్	24	...	3	...	...	1	8	...	36
బొంబయి	2	...	...	...	...	...	...	1	3
బీహారు	1	...	...	...	...	...	...	...	1
అస్సాం	2	...	...	...	...	...	...	1	3
ప. బెంగాల్	1	...	...	...	...	...	...	...	1
కూర్గు	...	...	...	...	...	...	...	...	...
ఢిల్లీ	1	...	...	1	...	...	...	...	2
మధ్యభారత్	1	...	...	...	...	...	...	...	1
పెప్సూ	...	...	1	...	...	...	...	...	1
పంజాబ్	1	...	...	...	...	...	...	...	1
రాజస్థాన్	7	...	...	...	...	...	...	...	7
సౌరాష్ట్ర	3	2	...	...	...	...	...	...	5
తిరువాన్కూర్-కొచిన్	9	1	...	...	3	...	...	...	13
భోపాల్	1	...	...	...	...	...	...	...	1
మొత్తం	81	4	4	1	3	2	1	16	3	115

నెహ్రూకు స్వామి సీతారాం లేఖ

(1 వ పేజీ తరువాయి)

నాయీ పలహాను పకాలంలో మీరు చెవిని బెట్టకపోతే, అవినీతిపరులు అసంఖ్యాకంగా మీ చుట్టు చేరినట్లు మీరు తెలుసుకోగలుగుతారు. సంఖ్యాబలమనే నిరంకుశత్వంగల వీరంతా, తమ దురాశాసిద్ధికి మిమ్మల్ని ఆ వల నెట్టి పారవేస్తారు లేదా, లంచగొండి తనమనే సముద్రంలో ముంచివేస్తారు. ఈ సుహృదాపత్తునుండి భగవంతుడు మిమ్మల్ని కాపాడుగాక అని నేను ప్రార్థిస్తున్నాను. మీకున్న గొప్ప పేరుప్రతిష్ఠలను మీ సహచరులు, సేవకులు దుర్వినియోగ పరచకుండ చూడండి. ఓటరు యొక్క మర్యాదను, ఓటు పవిత్రతను గౌరవించండి. ఓటరు తన విచక్షణాజ్ఞానాన్ని ఉపయోగించ నివ్వండి. అక్రమమైన ప్రచారాలలో, విజ్ఞప్తులతో తప్పుత్రోవన పెట్టకండి." ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో యిదే లక్ష్యంగా ఉండాలి.

కాంగ్రెసు టిక్కెట్ పై ఎన్నికైన ఆంధ్ర ప్రజాప్రతినిధులకు, శాంతియుతమైన చట్టబద్ధమైన సర్వవిధ మార్గాలలో పత్వర ఆంధ్రరాష్ట్ర సాధనకు కృషి చేసే స్వేచ్ఛ ఉండితీరాలి.

ఇటీవలే నేను నా మాతృభాషలో చేసిన "అపచారనిర్ణయ" ప్రకటనను, యిందుతో జతపరచి పంపుతున్నాను. తీరిక ఉన్నప్పుడు దయచేసి దానిని చదివి పరిశీలించండి. ఆంధ్రరాష్ట్రోద్యమ చరిత్రలో, క్షీణించిపోయి ఆయా ఘట్టాలను అది నిరూపిస్తుంది.

"మీరు ఆంధ్రదేశంలో పర్యటన మొదలు పెట్టబోయే ముందు, లేదా పర్యటన మొదలు పెట్టిన మొదటిరోజు అదైనా ఆంధ్రదేశంలో మొట్టమొదటగా కాలుపెట్టినచోట, సత్వరఆంధ్ర రాష్ట్ర నిర్మాణంవిషయమై ప్రభుత్వ విధాన మేదో వివరిస్తూ, ప్రకటనచేయాలని కోరుతున్నాను. అదిచాలాఔదార్యంగా ఉంటుంది. ఆంధ్రులకుమీరు ప్రేమపాత్రులౌతారు.

మీరు సంతృప్తికరమైన, సమగ్రమైనచర్య తీసుకోకపోయినట్లయితే, మాకు రెండే రెండు మార్గాంతరాలు వున్నాయి. అవితిప్పస్సు, సత్యాగ్రహము. ఈ రెంటిలో యేఒక్కటైనా గాని, లేక అవసరాన్నిబట్టి, యీ రెండూగాని కార్యరూపం దాల్చవచ్చు.

అనవసరమైన అవస్థలు, కోపతాపాలు లేకుండాచేయడం మీ చేతులో పనే.

పర ప్రభుత్వం హయాంలో దేశస్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయి. అవి రోజురోజు మరీ దారుణంగా తయారవుతున్నాయి. వాటిని చక్కబరచడానికి సంకల్పించిన చర్యలకు, వాస్తవంగా ఉన్న స్థితిగతులకు యెక్కడా పొంతే లేదు. ఓటరుకు స్వేచ్ఛ లేనిదే అతనికున్న లోకజ్ఞానం ప్రకారం అతను ప్రవర్తించనిదే, విషమ పరిస్థితిని అరికట్టుటకు తక్షణం విప్లవాత్మకమైన చర్యలను తీసుకోనిదే, రక్తపాతంతోగూడిన మహావిప్లవానికి మహాప్రళయానికి దారితీస్తుందని నా భయం.

ఆంధ్రరాష్ట్రం విషయంలో గాఢతమమైన తమ వాంఛను నిదర్శనమూపంగా, ఆంధ్రరాష్ట్రాభిలాషులు, మీ కాక సందర్భంలో కొన్ని ప్రదర్శనలు యేర్పాటుచేయబోతున్నారు. ఈ ప్రదర్శనల సందర్భంలో పెద్దమనిషి తిరహాగా, సక్రమంగా ప్రవర్తించాలని, వారందరినీ, ఖచ్చితంగా అదేశించడమైంది. ప్రదర్శనలు చూచి తాము ఆశ్చర్యపడడం, ఆహాపడడం జరుగవచ్చునే అనుమానంతో ముందుగానే, ఆసంగతి నేనిప్పుడు మీకు తెలుపుతున్నాను. ఆ ప్రదర్శనకార్యక్రమ వివరాలన్నీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి తెలియజేయబడినవి. ఆ ప్రతి, ముఖ్యమంత్రికిగూడా పంపబడినది. ఈలేఖ వ్రాయడంలో గల ఔచిత్యాన్ని, లేఖాంశాలను గురించి నేను అనేకరాత్రిళ్ళు జాగ్రత్తగా ఆలోచిస్తుండేవాడను. చివరకు యీ లేఖవ్రాయడం అవసరమనే నిర్ణయానికి వచ్చాను. అదివరకే యీ లేఖ ప్రయోజనకారి కాగలదనే నేను నమ్ముతున్నాను.

నీలం సంజీవరెడ్డిగారికి వ్రాసిన లేఖ

స్వామి సీతారాం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారికి ఈ దిగువ లేఖను వ్రాశారు:

ఈ నెల 26, 27 తేదీలలో శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఆంధ్రదేశములోచేయు సంచారమునకు సంబంధించిన యేర్పాట్లను మీరు గావించుచున్నారు. ఆంధ్రులలో వెలుగుచున్న ఆంధ్రరాష్ట్ర గాఢాభిలాషను శ్రీ నెహ్రూజీకి ప్రస్ఫుటమొనర్చవలెనని తిలంధ మాకులదు. అందుకొరకై రాష్ట్రాభిలాషు లను ప్రచారకులు ఆయాసభలకు వత్తురు. వారు సహజమైన, సౌజన్యమార్గమున సక్రమముగా ప్రవర్తింతురు.

వారు మూడునినాదములు చేయుదురు. (1) మహాత్మాగాంధికి జై (2) భారతిమాతకు జై. (3) ఆంధ్రరాష్ట్రానికి జై.

ఈ క్రిందివాక్యములుగల ఆరు అట్టలను వారు మానమున ప్రదర్శింతురు:

(1) సర్వోదయవిప్లవం కావాలి.
(2) భాషాప్రయుక్త రాష్ట్రస్థాపన కావాలి.
(3) సత్వర ఆంధ్రరాష్ట్ర స్థాపన కావాలి.
(4) ప్రఖ్యాతి ప్రజాస్వామికుడగు నెహ్రూ ఆంధ్రులవాంఛలను మన్నించాలి.
(5) ఓటరు మహాత్మ్యమును, ఓటు పవిత్రతను గౌరవించవలెను. అక్రమముగా వత్తిడిచేసి అతని విచక్షణాబుద్ధిని చెడగొట్టరాదు.
(6) ఆంధ్రరాష్ట్రమును గూర్చి ప్రభుత్వవిధానం తక్షణం ప్రకటించాలి. ఆలస్యమువల్ల అసంతృప్తి పెరిగి తీవ్రచర్యలకు దోవతీయును.

సభలో శ్రీ నెహ్రూజీ ఉపన్యాసం ప్రారంభం కాకముందున్నూ ఆయన ఉపన్యాసం అంతమైన పిమ్మట ను "సత్వర ఆంధ్రరాష్ట్ర స్థాపన కావాలి" అని ఒక్కొక్క నిమిషకాలము నినాదములు చేసెదరు.

ఆయా పట్టణములలో నలువైపుల నుండి భజన ముఠాలు బయలుదేరి సభ ఆరంభమునకు పూర్వము రాష్ట్రవాంఛను ప్రకటింతురు. శ్రీ నెహ్రూజీ ప్రయాణముచేయుమార్గం యిరుప్రక్కలను బారులుతీరి నిలవబడి రాష్ట్ర వాంఛను ప్రకటింతురు.

ఎచ్చటను శ్రీ నెహ్రూజీయెడ రవంతకూడ అనాదరణకాని అగౌరవము కాని చూపువుద్దేశము మాకుగాని ఆంధ్రరాష్ట్ర ప్రచారకులకుగాని లేదు.

మీకు యీ ఏర్పాట్లనురించి పుత్రరము వ్రాసినానని శ్రీ జవ్హర్‌లాల్ నెహ్రూగారికి నేను వ్రాసిన ఖరంగ్ లేఖలో వుదహరించినాను. దీని కి తన్నుపురిసేటు ముఖ్యమంత్రి గారికి పంపుచున్నాను.

ఆయా స్థలములలోని వుద్యోగస్థులు ఆంధ్రరాష్ట్ర ప్రచారకులకు ఆటంకము కలుగకుండా యుండునట్లు మీరును ముఖ్యమంత్రిగారును తగిన కట్టుబాట్లు చేయుదురని ఆశించుచున్నాను.

విజయవాడ బహిరంగసభలో స్వామి సీతారాం ప్రసంగం

విజయవాడ, డిశెంబరు 17: స్వామి సీతారాం గతరాత్రి యిక్కడి బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్ర వాంఛను భారత ప్రధాని అంగీకరిస్తారనే ఆశ తనకింకా ఉన్నదని చెప్పారు.

"ఆంధ్రదేశంలో నెహ్రూ పర్యటన సందర్భంలో ప్రదర్శనాలకు ఏర్పాటు చేయడంలో ఉద్దేశ్యం, ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్రవాంఛను, ఏమైనా సరే రాష్ట్రాన్ని సాధించి తీరాలనే పట్టుదలను ప్రధాని నెహ్రూకు వ్యక్తం చేయాలని మాత్రమే. నెహ్రూను అవమానపరుచుటకు ఈ ప్రదర్శనలు యేర్పాటు చేయబడుతున్నాయని అపార్థం తీయవద్దు. ఆయన భారతజాతికి ఆత్మవంటివాడు. ఆయనను అవమానపరచాలనే ఉద్దేశ్యం లేదు. నల్లజెండాల ప్రదర్శనగాని, 'మరలిపో' అనే నినాదాలుగాని యేమీ ఉండవు. ఈ ప్రదర్శనోద్యమ కార్యక్రమ వివరాలను, యావద్భారతికీ, భారత ప్రధాని నెహ్రూకు, మద్రాసు ముఖ్యమంత్రికి ఎరుకపరుస్తాను" అని స్వామిజీ నెల్లడించారు.

ఆంధ్రరాష్ట్ర సమస్య విషయంలో కేంద్ర ప్రభుత్వంలోనూ, రాష్ట్ర ప్రభుత్వంలోనూ ఉన్న ఆంధ్ర మంత్రుల స్తబ్దతను స్వామిజీ విమర్శించారు.

ఆంధ్రరాష్ట్రంలో పర్యటన ప్రారంభించేముందుగా, ఆంధ్రరాష్ట్ర సమస్యపై ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ, నెహ్రూ ఒక ప్రకటనచేయడం చాలా ఔదార్యవంతంగా ఉంటుందని స్వామిజీ అన్నారు.

ఈ సభకు, అయ్యదేవర కాళేశ్వరరావుగారు సంగేశం పంపుతూ, రాష్ట్ర సాధనకు ఆంధ్రులందరూ స్వామిజీ నాయకత్వాన పని చేయాలని అభ్యర్థించారు.

పాకిస్తాన్‌లో అపహృత స్త్రీల పునరుద్ధరణ

కార్యక్రమం చాలా మందంగా జరుగుతూ వుంది

లాహోరు, డిసెంబరు 16: వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో హిందూ సిక్కు అపహృతి స్త్రీల పునరుద్ధరణ చాలా నెమ్మదిగా కొనసాగుతున్నట్లు పశ్చిమ పాకిస్తాన్ అపహృతి స్త్రీ పునరుద్ధరణ సంఘాధ్యక్షుడు షేక్ సాదిక్ హుసేన్ ఈ రోజున చెప్పారు.

అపహృతి స్త్రీల పునరుద్ధరణకు గాను పెషావర్‌లో ఒక కార్యాలయం ప్రారంభించడానికి చేసిన అభ్యర్థనను పరిహరించి రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అంగీకరించలేదనికూడా ఆయన అన్నారు. అయితే పశ్చిమ పంజాబ్‌లో మాత్రం అపహృతి స్త్రీల పునరుద్ధరణ సంతృప్తికరంగా కొనసాగుతున్నదని ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమాలను చురుకుగా కొనసాగించడానికి ఇండియా, పాకిస్తాన్‌ల మంత్రులు సమావేశం జరపాలనే ప్రతిపాదనను షేక్ సాదిక్ హుసేన్ పునరుద్ఘాటించారు. ఈ విషయంపై పాకిస్తాన్ ప్రభుత్వం కాందిశీక పునరావాస శాఖామంత్రితో చర్చించినట్లు కూడా ఆయన చెప్పారు.

ఉక్కు ధరలు తిరిగి హెచ్చే సూచనలు

కేంద్ర ప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, డిసెంబరు 16: భారత ప్రభుత్వం త్వరలోనే ఉక్కు ధరలు పునః పరిశీలిస్తుందని తెలుస్తున్నది. ఇటీవల దేశంలో తయారైన ఉక్కు ధరలు పెంచిన కారణంగా మరొక కొత్త సమస్య ఉత్పన్నమైనది.

విదేశాల నుండి దిగుమతి చేసేఉక్కు ధరకు, దేశంలో తయారయ్యే ఉక్కు ధరకు ఉన్న భేదం టన్నుకు ఒకటికి 50 రూపాయల నుండి 25 రూపాయలకు తగ్గించబడినది. తత్పరిణామంగా ధరలు సమానంగా ఉంచడానికి భారత ప్రభుత్వం ఏర్పరిచినసంధి త్వరగా తరిగిపోతున్నది. పన్నుల సంఘం క్రిందటి పర్యాయం తయారుచేసిన నివేదికలో ఆనిధిలో 2,70,00,000 రూపాయలు ఉన్నట్లు పెర్కొనబడినది. ఆ తరువాత భారత ప్రభుత్వం తాలూ సంస్థకు 1,17,00,000 రూపాయలు, బెంగాల్ ఉక్కు సంస్థకు దాదాపు 85 లక్షల రూపాయలు, కలకత్తాకంపెనీకి దాదాపు 86 లక్షల రూపాయలు చెలించడానికి నిశ్చయించినది. ఉక్కు దిగుమతి తగ్గిన కారణంచేత పరిస్థితి విషమించడం మాత్రం జరుగలేదు. దిగుమతి చేసే ఉక్కుధర రిటేన్డ్ ధరకన్నా టన్నుకు 800 రూపాయలు అధికంగా ఉన్నది. అందువల్ల ఉక్కు ధరలు తిరిగి పెంచబడే అవకాశాలు లేకపోలేదు.

యునైటెడ్ ఫ్రంట్‌కు మరొక విజయం

తిరుచూరు, డిసెంబరు 17: యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి శ్రీ టి. కృష్ణన్ కున్నాకులమ్ నియోజకవర్గం నుండి తిరువాన్కూరు - కొచిన్ సమాఖ్య అసెంబ్లీకి ఎన్నుకొనబడినట్లు నెడిక్కడ ప్రకటన జరిగినది.

అమెరికా మధ్యవర్తిత్వం

(1 వ పేజీ తరువాయి)

బుద్ధిపూర్వకంగా హత్య చేసినందుకై ఆ రక్షకదళములోని వారికి ఆ హత్యనంతరము గౌరవప్రదమగు చిహ్నములను యిచ్చి యీజిప్టు ప్రభుత్వం సత్కరించింది. దీనినిబట్టి మామూలుగా యీ హత్యలను యీజిప్టు ప్రభుత్వం బాహాటంగా హర్షించి ప్రశంసించిందని అర్థమౌతోంది." అని ఆ లేఖలో వ్రాయబడెను. బ్రిటిషు పౌనికులను చంపవలెనని యీజిప్టు రక్షకదళములోని వారు ముందుగానే తమలో తాము చర్చించుకొన్నారు. వారు అవిధంగా బురకీదుల గోటువద్ద చర్చించుకొనుచుండగా చాటుగా ఆ సంభాషణ విన్నవాళ్లు కలరు. ఆ రహస్య సంభాషణ జరిగినప్పిమ్మట యీజిప్టు రక్షకదళము సాయంకాలము 3-30 గం॥ లకు, బ్రిటిష్ పౌనికులు తమ కుటుంబములతో సహా నివసించుచున్న భవనములపై తుపాకులు కాల్చారు. ఈజిప్టు రక్షకదళ భటులయొక్క పై అధికారులు వారికి హుసాయిస్తూ ప్రసంగాలు చేశారు. ఆ రక్షకభటులు పేరి ఆవేశంతో తుపాకులు పేల్చారు. వారు ముందుగా ఒకకుట్ర సంకల్పం చేసికొని కాల్చియుండాలి. లేదా వెర్రి వీరావేశంతో కాల్చియుండాలి. అంతేగాని యీజిప్టు రక్షకదళము ఆత్మరక్షణకై తుపాకులను కాల్చడంవల్ల యీ బ్రిటిష్ పౌనికులు మరణించలేదు. బ్రిటిష్ పౌనికాధికారి సర్ జార్జి ఎర్స్కిన్ యీ విషయంలో జరిపిన దరియాప్తుయూలంగా నిర్ణయింపబడిన విషయం ఏమంటే ఈ బ్రిటిష్ పౌనికులు ప్రయత్న పూర్వకంగా హత్య చేయబడినారు. అనికూడా బ్రిటిష్ ప్రభుత్వం ఆ లేఖలో తెలిపింది.

"ముస్లిం భ్రాతృమండలి"

నిషేధాజ్ఞను రద్దుచేస్తూ ఈజిప్టు ప్రభుత్వ ఉత్తర్వు

కైరో, డిసెంబరు 16: ఈజిప్టులో ఉన్న "ముస్లిం భ్రాతృమండలి" అనే సంస్థను 1949 డిసెంబరు మాసంలో ఈజిప్టు ప్రభుత్వం రద్దుచేసింది. ఆ సంస్థకు అనేకలక్షల పౌనుల ద్రవ్యనిధి ఉండేది. ఆ ద్రవ్యాన్ని యావత్తు ఈజిప్టు ప్రభుత్వము వశపరచుకున్నది. కాని యీ సంస్థను తిరిగి వ్యవహరించవచ్చునని నేడు యీజిప్టు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. దాని తాలూకు ద్రవ్యనిధిని తిరిగి దానికి యిచ్చివేయడమైనది. ఈ సం[redacted] నాయకుడు హసన్ ఎల్[redacted] గారు ఆ సంస్థలో చేరిన[redacted] యీ క్రింది రీతిగా ఒక విజ్ఞప్తి చేశారు. ముసల్మాను రాజ్యమీదకు దండెత్తివచ్చే శత్రువును ఎదిరించి పోరాడవలసిన విధి ప్రతిముసల్మానుకు కలదు. ఈ సంస్థకు ప్రత్యేకంగా ఒక సైనికదళం ఏర్పడలేదు

అల్లూరి శ్రీమన్నారాయణపై కేసుకొట్టివేత

1949 లో పోలీసుకాల్పుల నుండి తప్పించుకొన్న కమ్యూనిస్టు

ఏలూరు, డిసెంబరు 14: "ముద్దాయి సాయుధ రిజర్వు పోలీసుల బందోబస్తులోనుండి తప్పించుకొని పారిపోయినట్లుగా ప్రాసిక్యూషన్ తరపు వారు తెచ్చిన అభియోగం, చాలా అసంభవమైన విషయాలతోనూ, అవకతవకలతోనూ నిండివున్నది. (ప్రాసిక్యూషన్ తరపు వారు తాము ఆరోపించిన నేరాన్ని ఎంతమాత్రమూ రుజువు పర్చలేకపోయారు" అని నేడు జడిషియల్ మెజిస్ట్రేటు (పశ్చిమ గోదావరి) సి. శివరావుగారు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు నాయకుడు అల్లూరి శ్రీమన్నారాయణపై తేబడిన కేసులో తీర్పునిచ్చే సందర్భంలో ఇలా అన్నారు. ఆరోపింపబడిన నేరాలలో నిజానికి ముద్దాయి శిక్షార్హుడు కాదని మెజిస్ట్రేటు అభిప్రాయపడ్డారు. వేరొక ఖూనీ కేసు సందర్భంలో శ్రీమన్నారాయణకు హైకోర్టువారు విధించిన 5 ఏండ్ల కఠినశిక్షను అతడిప్పుడు అనుభవిస్తున్నాడని, ఆ శిక్ష ముగియగానే అతనిని విడుదల చేయవలసిందనీ జడ్జీ తీర్పులో పేర్కొన్నారు.

(ప్రాసిక్యూషన్ కథనం: ముద్దాయి అయిన అల్లూరి శ్రీమన్నారాయణకు కృష్ణాజిల్లా మెజిస్ట్రేటు ఒక ఖూనీ కేసు సందర్భంలో 1949 మార్చి 28 న శిక్ష విధించారు. ఈతనిని, కొద్దిశిక్ష నే అనుభవిస్తున్న మరొక ఖైదీ అచ్చిరాజును పంటపెట్టుకొని సాయుధ రిజర్వు పోలీసులిద్దరు బందరునుండి బెజవాడ మీదుగా రాజమండ్రి సెంట్రల్ జైలుకు తీసుకుపోతున్నారు. ఖైదీలిద్దరు, పోలీసులు నాటిరాత్రి బెజవాడలో మజిలీ చేశారు. మరునాడు రాజమండ్రికి పోవటానికని రైలు ఎక్కారు. పెద్దఅవుటుపల్లి స్టేషన్లో ముద్దాయి తిరిపు బంగువులు స్నేహితులు పలువురువచ్చి వారిని కలుసుకొన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటప్పుడు ఖైదీలు పోలీసులు ఏలూరు పవర్ పేట రైలు స్టేషన్లో దిగి ఏలూరులోని తాజ్ మహల్ హోటల్లో సాయంకాలం దాకా గడిపారు. 7 గంటలప్పుడు యిద్దరు ఖైదీలూ, పోలీసులిద్దరూ మరి ముగ్గురూ ఏ బూరులో ఒక కారు ఎక్కి రాజమండ్రివైపుకు ప్రయాణం పోనించారు. భీమడోలు జంక్షన్ యింకా 2 మైళ్లు దూరంలో వుండగా అక్కడ కారులో ఏదోభాగం చెడిపోయిందనే పాకుతో లోపల వున్న వారిందరినీ దింపివేశారు. తి[illegible] వా[illegible] పాకు అయిందీలేనిదీ[illegible] పోరు. తన లోగా ముద్దాయి ఆతనిని స్నేహితుల్ను కలసి పోలీసుల కండ్లలో కారం చల్లి ఏలూరు వైపుకు పారిపోయారు. అచ్చిరాజుమాత్రం ఏలూరుకు చేరుకొని, పోలీసులకు రిపోర్టు చేశాడు.

అల్లూరి శ్రీమన్నారాయణ ఎక్కడ వున్నాడీ అచూకీ దొరకనందువల్ల ఆతని వెంటబడ్డిన సాయుధ రిజర్వు పోలీసులిద్దరినీ, శ్రీమన్నారాయణసోదరుడు ఎ. బ్రహ్మానందాన్ని, కారును నడిపిన డ్రైవరు పెంటయ్యను, శ్రీమన్నారాయణ తప్పించుకు పారిపోయేందుకు వీలుగా కుట్రపన్నారనే నేరం మోపి వారిని ప్రాసిక్యూట్ చేశారు. లోగడ పశ్చిమగోదావరిజిల్లా సెషన్స్ జడ్జి వీరికి శిక్షలు విధించారు. కానీ, యీ శిక్షలను హైకోర్టువారు రద్దు చేశారు. ఈలోగా శ్రీమన్నారాయణకు విధించబడివున్న మరణ దండనను హైకోర్టువారు 5 ఏండ్ల కఠిన శిక్షగా మార్చారు. తరువాత కొంతకాలానికి శ్రీమన్నారాయణ కాకినాడలో పట్టుబడగా అతని పి. పి. సి 294, 224, 392, 394 సెక్షనుల ననుసరించి పోలీసులు ప్రాసిక్యూట్ చేశారు.

శ్రీ మన్నారాయణ తానునిర్దోషినని తనను తన బంధువులు మిత్రులూ బలవంతాన తప్పించారని, యింతకాలంగా వారు తనను నిర్బంధించి దాచివున్నందువల్ల తనకు తా నే మళ్లీ పోలీసులకు పట్టి లొంగిపోయే అవకాశం లభించలేదనీ తన వాదనలో చెప్పాడు.

సాక్ష్యాన్నంతటినీ పరిశీలించిన మీదట అసిస్టెంట్ సెషన్స్ జడ్జి సి శివరావుగారు ఏకీభవించలేదు. ముద్దాయి పోలీసుల కాపుదల నుంచీ పారిపోయాడని కానీ ఆ సందర్భంలో అతడు బందీ చేశాడని కానీ, పోలీసులు తమ విధులను నిర్వర్తించనీయకుండా అడ్డుపడ్డారని కానీ ప్రాసిక్యూషన్ తరపువారు ఋజువు చేయలేక పోయారని జడ్జి అభిప్రాయపడ్డారు. కేసు నిర్ధారణ విషయంలో పచ్చివ సందేహానికి గల ప్రయోజనాన్ని ముద్దాయికే వదలి పెడి అతనిని విడుదల చేయవలసిందిగా తీర్పు యిచ్చారు.

ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు కె. లక్ష్మణ, ముద్దాయి తరపున వాకాల రామారావు, సి. హెచ్. లింగయ్యగార్లు వాదించారు.

ముస్లిం విద్యార్థినులకు మోటారు సప్లయి

నుదరాసు, డిసెంబర్ 15: నవర్న మెంటు హోబర్టు ముస్లింవిద్యార్థినుల సెకండరీ స్కూళ్ళలోను, జార్జిటౌన్ లోని ముస్లింగరల్స్ హైస్కూల్లోనూ చదువే విద్యార్థినుల రాకపోకల నిమిత్తం చిన్న మోటారు కొనుగు ట్రాన్స్పోర్టు డిపార్టుమెంటు నుండి విద్యాశాఖ క్రిందికి మార్చుటకు ప్రభుత్వంవారు అంగీకరించారు.

రైతుకు యిష్టమైన ఏజెంటు ద్వారానే ధాన్య సేకరణ

జరగాలని పర్వతనేని వెంకటరత్నంగారి సూచన

నూజివీడు, డిసెంబరు 10: కృష్ణా జిల్లాలో ధాన్యసేకరణకు గాను అమలులోవున్న జోనల్ పద్ధతివల్ల అంతిమంగా రైతులు ధాన్యం అప్పగించి డబ్బుకోసం వేచివుండవలసివస్తున్నదని వివరిస్తూ పర్వతనేని వెంకటరత్నంగారు దేవుని ప్రకటన చేస్తున్నారు.

"కృష్ణాజిల్లాలో మొత్తం నూరు రైస్ మిల్లులు వున్నాయి. ఒక్కొక్క మిలుకు స్వంతి పెట్టుబడి సుమారు రు. 50 వేలు చొప్పున ముత్తం పెట్టుబడి రు. 50 లక్షలు. జిల్లాలోని మూగాని తాలూకాలనుండి పగటును పెకరించి వలసిన బియ్యం 2,40,000 టన్నులు. అంటే 8,60,000 టన్నుల ధాన్యం. ఈధాన్యం అంతా కూడా పంటలువచ్చిన 100 గోనులలోగా రైతులు ప్రాక్యూరింగ్ ఏజెంట్లకు అమ్మివలసి వున్నది. ఒక్కొక్క మిల్లు 3600 టన్నుల ధాన్యం, అంటే 47000 బస్తాలు-కొనవలసివున్నది. ప్రభుత్వం ప్రతి జోన్లోనూ రెండుమిల్లులను ప్రాక్యూరింగ్ ఏజెంట్లుగా నియమించారు. ఈ మిల్లుల వారు రైతులకు పకాలంలో డబ్బు యీయటం లేదు. ప్రభుత్వం నిర్మయించిన రేటుకు ప్రభుత్వమే నిర్మయించిన ఏజెంటుకు తప్ప యితరులకు ధాన్యం అమ్మ వీలులేక, అలాఅమ్మనారావలసిన డబ్బు అవసరాలకు అందక రైతులు బాధ యిబ్బందులు పడుతున్నారు. మిల్లువారికొనైనా వుదమరించిన పరిస్థితినిబట్టి వంటనే డబ్బు చెల్లించి ధాన్యం తీసుకోవటం కష్టం. రైతుకొనమిల్లులవారు వారి వుసులు బాటునుబట్టి డబ్బు చెల్లించే దాకా ఆగటం కష్టం. (నిరుడు యిచ్చిన ధాన్యానికి యీనాటివరకూ డబ్బుముట్టని రైతులు ఎందరో వున్నారు.) జోనల్ పద్ధతి ప్రవేశపెట్టినందువల్ల రైతు తాను ఎరుగని ఒక మిల్లరుకు తన ధాన్యాన్ని అప్పగించమని నిర్బంధం పెట్టినట్లు అవుతున్నది. కోతలకు, కూలీలకు రైతులకు డబ్బుకావల వున్నది. ప్రభుత్వం జోనల్ పద్ధతి రద్దుచేసి రైతు తనకు యిష్టమైన ధాన్యసేకరణ ఏజెంటుకు ధాన్యం అమ్ముకోనేందుకు అవకాశం కల్పించవలసినదిగా ప్రార్థిస్తున్నాను."

ధాన్య సేకరణ సంఘాల స్థాపన

కొండూరు హనుమంతరావుగారు (పామర్రు) యిలా వ్రాస్తున్నారు:

"ప్రభుత్వం ధాన్య సేకరణ విషయంలో క్రిందటి వరి కోతలసమయాన [illegible] పనకపోవటం; సకాలంలో [illegible] డిపోలకు ఆహార వస్తువులను సప్లయి చేయకపోవటం; కొన్ని గ్రామాలలో అసలు డిపోలనే నెలకొల్పకపోవటం వంటి లోపాలే ఆంధ్రదేశంలో పట్టి బస్తా ఈనాడు 40 రూపాయలు అమ్ముటానికి మినులుప్రాంతమైన తెనాలి తాలూకాలో కూడా ప్రజలు తిండికి కష్టపడటానికి కారణమైంది. ప్రభుత్వం ఆగస్టు డిశెంబరుల మధ్య పడ్డకోసం గ్రామాలపై దాడిచేసే కంటే, కోతల దగ్గర నుంచీ జాగ్రత్తపడటం చాలాఅవసరం. దానివలన రైతులకూ భారంతగ్గుతుంది.

కాబట్టి ప్రతి గ్రామంలోను వెంటనే ఆహార ధాన్యసేకరణ సంఘాలను స్థాపించి, గ్రామకరణాల లెక్కల ప్రకారం అన్ని ఖర్చులు పోను, పాలుకు కుటుంబానికి సరిపోయే ధాన్యాన్ని ఉత్పత్తిదారులకు మిగిల్చి మిగతా ధాన్యాన్ని సక్రమ రేట్లకు ప్రభుత్వం సేకరించి, దానిని ఆయా జిల్లాలోని తరుగు ప్రాంతములకు, మిగిలిన ధాన్యాన్ని ఇతర ఋమ ప్రాంతాలకు సరఫరాచేసి రాబోయే సంవత్సరంలో ప్రజలు ఋమానికి గురికాకుండా ప్రభుత్వం యిప్పటినుండీ తగు శ్రద్ధవహించాలి." (స్వ. వి.)

బ్లాక్ మార్కెటు కేసు దాఖలుకు కలెక్టరు నిరాకరణ

బీరాల, డిశెంబరు 12: బియ్యం చిల్లరవర్తకుడు జి. ఎల్. జేనియల్ గారు బియ్యం బ్లాక్ మార్కెటులో అమ్మిన అనుమానంపై బ్లాక్ మార్కెటింగ్ నిరోధకశాఖ పోలీసు సబ్ యిన్స్పెక్టరు ఎస్. వి. సంజీవయ్యగారు వీరి పుస్తకాలను తనిఖీ చేసి కేసు పెట్టేందుకు అనుమతి యిమ్మని గుంటూరుజిల్లా కలెక్టరును కోరారు. ఏ దర్యాప్తీ తీసుకోవద్దని జిల్లా కలెక్టరు గారు సంజీవయ్యగారికి వుత్తరువు పంపారు. జేనియల్ గారు తాను నిర్దోషినని తెలుపుతూ ఒక అర్జీని కలెక్టరుకు పెట్టుకొనివున్నట్లు తెలుస్తున్నది.

జేనియల్ గారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. (స్వ. వి.)

మద్యపాననిషేధచట్ట ఉల్లంఘన నేరాలు

జగ్గయ్యపేట, డిశెంబరు 10: (1) స్థానిక ప్రొహిబిషన్ (మద్యనిషేధ) సబ్ యిన్స్పెక్టరు యన్. సత్యనారాయణరావుగారు మొన్న రాత్రి పెద్దాపురి అడవులలో దాడిచేసి 60 గ్యాలనుల వూట 48 డ్రాముల సారా స్వాధీనపరచుకొని 8 మందిని అరెస్టుచేసి కేసు పెట్టినారు. బర్జాతుకూడెం తోటరాములు సారా నిల్వవుంచుకున్నందుకు రు 100/- లు నాగుల నారాయ్య, టి. సర్వయ్యలు (త్రాగినందుకు తిలా రు 20/- లు; జగ్గయ్య సారా నిల్వవుంచినందుకు రు 50/- లు (త్రాగినందుకు రు 20/- లు స్థానిక మేజిస్ట్రీటు, పి. లక్ష్మణరావుగారు జరిమానాలు విధించారు.

(2) పట్టణంలోని 40 వేల మంది ప్రజలు నీటికోసం, వర్షం అలవికాని కష్టాలనుభవిస్తున్నారు. అన్ని బావులలోనూ నీరు పూర్తిగా యెండిపోయినది. మునిసిపాలిటీ వారు రాత్రి పగలనకుండా 5 లారీలలో నీరు తెప్పించి పటణ మంతటా సరఫరా చేస్తున్నారు. అయినా కొంతమందికి నీరు లభ్యం కావడం లేదు. రాత్రులందు వీధులలో, బావి దగ్గరకొని స్త్రీలు పైతెమ, లారీల కోసం నిరీక్షించ వలసిన పరిస్థితి యేర్పడింది. (స్వ. వి.)

చీరాలలో బియ్యం కరువు

చీరాల, డిసెంబరు 12: ఈ పట్టణం రేషన్ షాపులలో బియ్యం దొరకడం లేదు. రైళ్లలో బియ్యం దొంగతనంగా రవాణా చేసేవారిని అధికారులు తీవ్రంగా సోదాచేసి పట్టుకొంటుండడం మూలంగా, యిక్కడ బియ్యం దొరకక శేరు 1-9-0 నుండి 2-4-0 వరకూ ధర పెరిగింది. ఇంకా పెరిగే లక్షణే కన్పిస్తున్నది. బీదలకు మరీ కష్టంగా ఉన్నది. ముష్టివాళ్లు సంఖ్య రోజురోజు పెరుగుతోంది. మొత్తం మీద ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోకపోతే పరిస్థితి క్లిష్టంగా మారుతుంది. (స్వ. వి.)

కంభం తాలూకాను వెంటనే కరువుప్రాంతంగా ప్రకటించాలి

గిద్దలూరు, డిశెంబరు 13: పి. బసిరెడ్డిగారు యిలా వ్రాస్తున్నారు: "ఈ తాలూకాలో ప్రసిద్ధికెక్కిన వరదరాజమ్మగారి చెరువు యెండిపోయింది ఈ చెరువుక్రింద పాగయ్యే సుమారు 9 వేల ఎకరములకు గాను 6 వేల యెకరాలలో రెండు అణాల పంటగూడ పండలేదు. ఇతర చిన్న చెరువులక్రింద పంటలపరిస్థితి యింకా అధ్వాన్నముగా వున్నది. గింజలు దొరకక బీదప్రజలు కట కట పడుతున్నారు. ప్రభుత్వము ఈ తాలూకాను ఋమప్రాంతముగా ప్రకటించి ప్రతి గ్రామములోను చౌక డిపోలను స్థాపించాలి. కూలీల జీవనోపాధికై ప్రభుత్వము వెంటనే కరువుపనులను ప్రారంభించాలి. పైరు నష్టపడిన భూములకు రెమిషను యిచ్చే వరకు శిస్తువసూళ్లు ఆపుచేయించాలి."

లక్కిరెడ్డిపల్లె ఫిర్కా

కడప, డిశెంబరు 13: సిద్దం సుబ్బన్న (కడప) గారు యిలా వ్రాస్తున్నారు: "రాయచోటి తాలూకా లక్కిరెడ్డిపల్లె ఫిర్కా గ్రామాదులలో వర్షాభావంవల్ల, ప్రజలకు, కూటికీ, నీటికీ, పశువులకు మేత కరువై పోయి బందలకొలది కుటుంబాలు తమ పశువులను తోలుకొని వలసపోతున్నారు. ఇక్కడ రూపాయకు 1 శేరు మెట్ట గింజలుకూడా దొరకడంలేదు. బియ్యం మచ్చునకు కూడా కానరావడం లేదు. అనేక పల్లెలలో త్రాగుటకు నీరు కూడా దొరకటంలేదు. పనిపాటలు లేక పాటకజనం, పన్నుకంటుకున్న డొక్కలతో, అర్ధనగ్న శరీరాలతో పొలం, పుల్లలు, ఆకులలుమీ తింటూ వున్న దృశ్యాలు నేను చూచాను. ప్రభుత్వమువారు తక్షణమే యీ ఫిర్కాను, ఋమప్రాంతంగా గుర్తించి కరువుపనులు కల్పించి, గంజి కేంద్రాలు, చౌకధాన్యం డిపోలు, పశుగణానికి గడ్డి డిపోలు యేర్పాటు చేయాలి."

గుంటూరుజిల్లాలో యిరిగేషన్ పనులు

గుంటూరు, డిసెంబరు 10: ఈ జిల్లా పశ్చిమ కృష్ణాజిల్లా యిరిగేషన్ సమావేశం రేపల్లెలో తెనాలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు భవరాజన్ గారి అధ్యక్షతను జరిగింది. కృష్ణా డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు డి. హెచ్. డేవిడ్ గారు నివేదిక సమర్పించారు. అప్పాపురం ప్రాజెక్టుపద్ద భూములు నీటిలో మునిగిపోకుండా తగు చర్య తీసుకొన్నామనీ, వరదనీరు సముద్రంలోకి ప్రవహించే టట్లుగా త్రోవ తీసి 'సీబార్టు' తెరిచే విషయం నూపరింటెండింగ్ ఇంజనీరు పరిశీలిస్తున్నారని తెలియచేశారు.

తుంగభద్రా ప్రాజెక్టు రిజర్వాయరు పూర్తిఅయితే రెండో పంటకు నీరులో తగినంతనీరు వుండగలదనీ, ఆ రిజర్వాయరు పూర్తిఅయ్యే ఈ 4 ఏండ్లు వ్యవధిలో రైతులు శ్రద్ధతీసుకొని రెండో పంటవలన పూర్తి ప్రయోజనం పొందవలసిందని కోరారు. 1951 లో ఆరంభించిన అధికారాహారోత్పత్తి స్కీమును సింహావలోకనం చేసి యీ డెల్టాక్రింద యింతకన్నా ఆయపట్టు యిప్పట్లో పెరగదని చెప్పారు. లోగడ 8 లక్షల 80 వేల ఎకరాలే ఆయకట్టుగా నిర్ణయించినప్పటికీ యిప్పుడు 4 లక్షల 40 వేల ఎకరాలవరకు పెరిగిందని తెలియచేశారు. (స్వ. వి.)

కడపజిల్లాలో క్షామ నివారణ కృషి

జిల్లాకలెక్టరు వివరణ

కడప, డిసెంబరు 14: ఈ జిల్లాలోని వాతావరణ పరిస్థితులను గూర్చి పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ, ప్రకృతి నిజంగా యీ జిల్లాకు చాలా వ్యతిరేకమైందనీ, ప్రజల బాధలను వుపశమింపచేసేందుకు తాము కొన్ని చర్యలు అమలు జరుపుతూనే జిల్లా కలెక్టరు వీ. నివేకానంద మూర్తిగారు అన్నారు.

కలెక్టరు యిటీవల ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం, పులివందల తాలూకాలలో పర్యటించారు. ఒక్క పెద్ద పశువులో ఫిర్కాల తిప్పమిగిలిన అన్నిచోటా జొన్న 4 అణాల పంటను మించబోదని కలెక్టరు అన్నారు. చాలాచోట పంట 2 అణాలే వుంటుందని, వేరుశెనగ పంట కూడా ఏమీ సంతృప్తికరంగా లేదనీ, శిస్తు మిదరాలు యివ్వటం తప్పక పోవచ్చునని అన్నారు.

సంవత్సరం నెలలో జిల్లాలో వానపడిందికానీ అది అత్యల్పం. మెట్ట పంటలు విరివిగా నాటేవి పులివందల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తాలూకాలలో 30 శాతంకు మించి వర్షించలేదు. కడపలో 1.62 అంగుళాల వాన కురిసింది. ఈ మాత్రం వానైనా కురవకపోతే కర్నూలు-కడప యిరిగేషన్ కాలువ ఆధారంతో పండే పొలాలన్నీ పూర్తిగా దీపులయ్యేవే. బద్వేలు తాలూకాలో 4.14, సిద్దవటే తాలూకాలో 3.53, రాజంపేట తాలూకాలో 2.66 అంగుళాల వాన పడినప్పటికీ అక్కడ చాలినంత నీరు లభించలేదు.

పనులు దొరకని కూలీలుమాత్రం అనంతపురం, బళ్లారిజిల్లాలకు వలస పోతున్నమాట వాస్తవమే కానీ వలస భారీఎత్తున సాగిపోతున్నదటనం సత్యదూరమని అన్నారు. అనంతపురం జిల్లాలో కుముద్వతీ, తుంగభద్ర ప్రాజెక్టులో, బళ్లారిజిల్లాలో తుంగభద్ర ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగుతున్నందువల్ల యిక్కడ పనులు దొరకని బీదకూలీలు, వ్యవసాయ కూలీలకు అది ఒక ఆకర్షణ అయింది. అక్కడదొరికే కూలీ, అక్కడపరిస్థితులుయిక్కడికంటే బాగా నేవున్నాయి.

పేదలబాధలు తప్పించే వుద్దేశంతో యీ జిల్లాలో నే చిన్న చిన్న ప్రాజెక్టు పనులు, రోడ్డు పని ప్రారంభించామని కలెక్టరు తెలియచేశారు. కూలీలు పనులు చేసే చోటనే డేపోలు తెరిచామనీ, తమ పరిస్థితులు హెచ్చుగా వున్న రాయచోటిలో 11 దాకా గంజిపోసే కేంద్రాలు, 62 చౌకవలల డిపోలు స్థాపించామనీ, జిల్లాలో మొత్తం 30 గంజిపోసే కేంద్రాలు, 250 చౌక వలల డిపోలస్థాపన జరిగిందనీ తెలియచేశారు. ఒకసారు ప్రజలు అక్కర లేదన్న ఎర్రజొన్నకే నేడు ప్రజలు ఎగబాసుతున్నారనీ, యిప్పటికే 600 టన్నుల ఎర్రజొన్న పంపిణీ జరిగిందనీ యింకా 400 టన్నుల కోసం అడిగి వున్నామనీ చెప్పారు.

తమ పర్యటనలో హైస్కూల్ ఇంజనీరు వున్నారనీ, రోడ్డు పనులను ఆరంభించ వలసివచ్చినా తాము వారిని కోరి వున్నామనీ, అప్పుడే ఆవిధంగానూ కొన్ని పనులు ప్రారంభమై వున్నాయనినూడా కలెక్టరు చెప్పారు.

నిస్సహాయులై వున్న పేదవారికి బతుకు బళ్ల బుచ్చేందుకు అప్పులే మైనా యీయబోతున్నారా అని అడిగితే ఆ అధికారం తమకు లేదన్నారు. అయినప్పటికీ సరియైన ధరావతులు పెట్టే రైతులకు అప్పులిచ్చే అవకాశాలు వుంటే పరిశీలించమని ఆంధ్రా బ్యాంకును తాము కోరివున్నట్లు తెల్పారు.

చౌకవలల డిపోల నిర్వహణ భారాన్ని స్వీకరించేందుకు రాయచోటి తాలూకాలో ఎవ్వరూ యిష్ట పడటంలేదని నేడు నిజమేనా అని అడిగితే, రు. 200/-చొప్పున ధరావతు కట్టేందుకు రైతులు వర్తకుల వద్ద డబ్బు లేకపోవటయే అసలు విషయమని సమాధానమిచ్చారు.

కొందరు యజమానులు తమ భూములను రోడ్డుకోసం యిచ్చి వేయ నిరాకరిస్తున్నందువల్ల యీ జిల్లాలో యుద్ధానంతర రోడ్డు అభివృద్ధి కార్యక్రమం కుంటుపడుతున్నదని జిల్లాబోర్డు అధ్యక్షుడు చేసిన ప్రకటన కలెక్టరు గారి దృష్టికి తేబడింది. ఆ విధంగా నిరాకరించే యజమానులపై తగు దర్యాప్తు కొంటామని కలెక్టరు అన్నారు.

చెరువుల అభివృద్ధి కార్యక్రమాన సారం 18 పెద్దవి, 40 చిన్నవి చెరువుల అభివృద్ధి జరుగవలసి వుండగా యిప్పటికి 12 పెద్దవి, 14 చిన్నవి చెరువులకు సంబంధించిన పనులు మాత్రమే పూర్తి అయినాయి. బావుల పజ్జిడీ, వ్యవసాయక పథకాల ననుసరించి 18, 800 టన్నుల ఆదినపు పంట రావలసి వుండగా 100 టన్నుల పంట మాత్రమే అదనంగా వచ్చిందట! (స్వ.వి.)

కృతి సమర్పణ

విజయవాడ, డిశెంబర్ 13: వేదాంతకవి తాము రచించిన "పాండురంగ పాదుకాలు" అనే గ్రంథాన్ని శ్రీ కొమ్మూరి బాల బ్రహ్మానందదాసుకు యీ 9 న కృతియిచ్చారు. శ్రీయుతులు చుండూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, పాటిబండ్ల మాధవశర్మ, మోపర్రుదాసు, దోమా వెంకటస్వామిగుప్త, కొండవీపల్లి కవి కొండ మొదలైనవారు రచయితను కృతిభర్తనుగూర్చి ప్రసంగించారు. షేక్ ఆదంసాహెబ్ బృందం సన్మానయినినిపించారు. (స్వ. వి.)

చిత్తూరు జిల్లాలో క్షామపరిస్థితులు

పరిశీలనార్థం రెవెన్యూబోర్డు సభ్యుని రాక

చిత్తూరు, డిసెంబరు 15: ఈ జిల్లాలో క్షామపరిస్థితులను, వాటి నివారణకు ఉద్దేశింపబడిన పనులను స్వయంగా పరిశీలించే నిమిత్తం రెవన్యూబోర్డు సభ్యుడు వి. యన్. కుద్వా (వి. సి. యన్.) గారు చిన్న సాయంత్రం యిచటికి వచ్చారు. ఈ ఉదయం 8 గంటలకు, జిల్లాకలెక్టరు, రెవన్యూ డివిజనల్ ఆఫీసర్లు ఇంజనీర్లు మున్నగు వారితో కలసి, జిల్లాలో క్షామ ప్రాంతాలలో పర్యటనకు బయలుదేరి వెళ్ళారు. 18 వ తేదీవరకు పర్యటిస్తారు. స్వ.వి.

చిత్తూరులో నీటి కరువు

చిత్తూరు, డిసెంబరు 15: ఈ పట్టణంలోని 40 వేల మంది ప్రజలు నీటికోసం, వర్షం అలవికాని కష్టాలనుభవిస్తున్నారు. అన్ని బావులలోనూ నీరు పూర్తిగా యెండిపోయినది. మునిసిపాలిటీ వారు రాత్రి పగలనకుండా 5 లారీలలో నీరు తెప్పించి పటణ మంతటా సరఫరా చేస్తున్నారు. అయినా కొంతమందికి నీరు లభ్యం కావడం లేదు. రాత్రులందు వీధులలో, బావి దగ్గరకొని స్త్రీలు పైతెమ, లారీల కోసం నిరీక్షించ వలసిన పరిస్థితి యేర్పడింది. (స్వ. వి.)

చీరాలలో బియ్యం కరువు

చీరాల, డిసెంబరు 12: ఈ పట్టణం రేషన్ షాపులలో బియ్యం దొరకడం లేదు. రైళ్లలో బియ్యం దొంగతనంగా రవాణా చేసేవారిని అధికారులు తీవ్రంగా సోదాచేసి పట్టుకొంటుండడం మూలంగా, యిక్కడ బియ్యం దొరకక శేరు 1-9-0 నుండి 2-4-0 వరకూ ధర పెరిగింది. ఇంకా పెరిగే లక్షణే కన్పిస్తున్నది. బీదలకు మరీ కష్టంగా ఉన్నది. ముష్టివాళ్ల సంఖ్య రోజురోజు పెరుగుతోంది. మొత్తం మీద ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోకపోతే పరిస్థితి క్లిష్టంగా మారుతుంది. (స్వ. వి.)

కంభం తాలూకాను వెంటనే కరువుప్రాంతంగా ప్రకటించాలి

గిద్దలూరు, డిశెంబరు 13: పి. బసిరెడ్డిగారు యిలా వ్రాస్తున్నారు: "ఈ తాలూకాలో ప్రసిద్ధికెక్కిన వరదరాజమ్మగారి చెరువు యెండిపోయింది ఈ చెరువుక్రింద పాగయ్యే సుమారు 9 వేల ఎకరములకు గాను 6 వేల యెకరాలలో రెండు అణాల పంటగూడ పండలేదు. ఇతర చిన్న చెరువులక్రింద పంటలపరిస్థితి యింకా అధ్వాన్నముగా వున్నది. గింజలు దొరకక బీదప్రజలు కట కట పడుతున్నారు. ప్రభుత్వము ఈ తాలూకాను ఋమప్రాంతముగా ప్రకటించి ప్రతి గ్రామములోను చౌక డిపోలను స్థాపించాలి. కూలీల జీవనోపాధికై ప్రభుత్వము వెంటనే కరువుపనులను ప్రారంభించాలి. పైరు నష్టపడిన భూములకు రెమిషను యిచ్చే వరకు శిస్తువసూళ్లు ఆపుచేయించాలి."

లక్కిరెడ్డిపల్లె ఫిర్కా

కడప, డిశెంబరు 13: సిద్దం సుబ్బన్న (కడప) గారు యిలా వ్రాస్తున్నారు: "రాయచోటి తాలూకా లక్కిరెడ్డిపల్లె ఫిర్కా గ్రామాదులలో వర్షాభావంవల్ల, ప్రజలకు, కూటికీ, నీటికీ, పశువులకు మేత కరువై పోయి బందలకొలది కుటుంబాలు తమ పశువులను తోలుకొని వలసపోతున్నారు. ఇక్కడ రూపాయకు 1 శేరు మెట్ట గింజలుకూడా దొరకడంలేదు. బియ్యం మచ్చునకు కూడా కానరావడం లేదు. అనేక పల్లెలలో త్రాగుటకు నీరు కూడా దొరకటంలేదు. పనిపాటలు లేక పాటకజనం, పన్నుకంటుకున్న డొక్కలతో, అర్ధనగ్న శరీరాలతో పొలం, పుల్లలు, ఆకులలు తింటూ వున్న దృశ్యాలు నేను చూచాను. ప్రభుత్వమువారు తక్షణమే యీ ఫిర్కాను, ఋమప్రాంతంగా గుర్తించి కరువుపనులు కల్పించి, గంజి కేంద్రాలు, చౌకధాన్యం డిపోలు, పశుగణానికి గడ్డి డిపోలు యేర్పాటు చేయాలి."

గుంటూరుజిల్లాలో యిరిగేషన్ పనులు

గుంటూరు, డిసెంబరు 10: ఈ జిల్లా పశ్చిమ కృష్ణాజిల్లా యిరిగేషన్ సమావేశం రేపల్లెలో తెనాలి రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు భవరాజన్ గారి అధ్యక్షతను జరిగింది. కృష్ణా డివిజన్ ఎగ్జిక్యూటివ్ యింజనీరు డి. హెచ్. డేవిడ్ గారు నివేదిక సమర్పించారు. అప్పాపురం ప్రాజెక్టుపద్ద భూములు నీటిలో మునిగిపోకుండా తగు చర్య తీసుకొన్నామనీ, వరదనీరు సముద్రంలోకి ప్రవహించే టట్లుగా త్రోవ తీసి 'సీబార్టు' తెరిచే విషయం నూపరింటెండింగ్ ఇంజనీరు పరిశీలిస్తున్నారని తెలియచేశారు.

తుంగభద్రా ప్రాజెక్టు రిజర్వాయరు పూర్తిఅయితే రెండో పంటకు నీరులో తగినంతనీరు వుండగలదనీ, ఆ రిజర్వాయరు పూర్తిఅయ్యే ఈ 4 ఏండ్లు వ్యవధిలో రైతులు శ్రద్ధతీసుకొని రెండో పంటవలన పూర్తి ప్రయోజనం పొందవలసిందని కోరారు. 1951 లో ఆరంభించిన అధికారాహారోత్పత్తి స్కీమును సింహావలోకనం చేసి యీ డెల్టాక్రింద యింతకన్నా ఆయపట్టు యిప్పట్లో పెరగదని చెప్పారు. లోగడ 8 లక్షల 80 వేల ఎకరాలే ఆయకట్టుగా నిర్ణయించినప్పటికీ యిప్పుడు 4 లక్షల 40 వేల ఎకరాలవరకు పెరిగిందని తెలియచేశారు. (స్వ. వి.)

అనంతపురం జిల్లాలో పైరుల నష్టం

వివరాల సేకరణకు కలెక్టరు వుత్తరువు

అనంతపురం, డిసెంబరు 13: జిల్లాలోని అన్ని తాలూకాలలోను పంటలు ఎంతెంత మేరకు నష్టమైనదీ వేలుపుతూ నివేదికలు పంపవలసినదిగా తహశీల్దారులనందరినీ తాము కోరివున్నట్లు జిల్లా కలెక్టరు టి. జి. జాక్సన్ గారు పత్రికా విలేఖరులకు చెప్పారు. ఈ నివేదికలన్నీ ఈ 15 లోగా నే అందగలవనీ, తాము రెవన్యూ బోర్డువారికి పూర్తివివరాలతో ప్రస్తుత పరిస్థితిని యీ మాసాంతంలోగా నే తెలియచేయగలమనీ చెప్పారు.

కదిరి తాలూకాలో శిస్తు వసూళ్ళు వాయిదా

కదిరి తాలూకాలో జనవరినెల నుంచి శిస్తులవసూలు ఆరంభంకావలసి వున్నది. పంటలు ఎంతివరకు నష్టమైనదీ అంచనా కట్టేందుకు గాను యీ కార్యక్రమాన్ని ఒక్క నెల గోజులపాటు వాయిదా వేయవలసి వున్నదనికూడా కలెక్టరు తెలిపారు.

కడపజిల్లాలో పశువులపోషణ

అభివృద్ధిమార్గాలపై పశువైద్యుల సమాలోచనలు

కడప, డిశెంబరు 11: స్థానిక పశువైద్యశాలలో గడచిన ఆదివారంనాడు జిల్లాలోని పశువైద్యులు జిల్లాపశువైద్యశాఖాధికారి బి. ఎ. షింజీగారి అధ్యక్షతను సమావేశమై యీ జిల్లాలోపశువులకు గ్రాసాన్ని సేకరించే మార్గాలనుగురించి, పశువుల తెగుళ్ల నిరోధక మార్గాలనుగూర్చి చర్చలు జరిపారు. కోళ్ళ అభివృద్ధిశాఖాధికారి హెచ్. నరహరిరావు గారు కూడా ప్రత్యేక ఆహ్వానంపై యిందు పాల్గొన్నారు.

జిల్లా అడవులమయమైవున్నప్పటికి యిక్కడ పశువుల మేతకు కటకటగా వుండటం శోచనీయం. ముఖ్యంగా రాయచోటితాలూకాలో గడ్డిని విపరీ

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 17.

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు కవరను 1-8 ఎడ్వర్టుమెంటు సేల్సుటాక్సుతోసహా రు 76 2-0 పెట్రాంగారు రుం 116.12.0 మూనబంగారు 105 4-0 పీమువెండి రుం 100-8 (రెడి) 188-8-0 వెండి రుం 1-8 1.15.0.

పేరుశెనగ (531 పౌ 1-8 ఎక్సుకోస్తా గిడంగుల మెషీన్ పేల్సుటాక్సుతో సహా)	రు. 177.0.0-1 9 0.0
వేడిశెనగనూనె ఎక్సుపెంట్ బిలో 3% (500 పౌ.)	రు 362 0 0
డిశంబరు	రు. 361 8.0-362
జనవరి	370-371
ఫిబ్రవరి	రు. 372-373
కొబ్బరికాయ నూనె (37½ పౌనులు గల డబ్బా)	
ఒకటి ఎం. ఎస్. బ్రాండ్	రు. 37-0.0
పౌకార్	రు. 38.12.9

ఆముదం

500 పౌనులు గల బాయిల ఒకటి	
"తిరువత్తూర్"	రు 4 0 0-0
పరిపాలపుపేట"	రు. 460-0 0

పంచదార

"హోప్సేల" (2 అందరు)	రు. 91-0-2
లోహట్— "	97-13.7
లహారియర్ "	98 6.3

బొంబై వెండిబంగారుమార్కెట్

బొంబాయి, డిసెంబరు 17: నేడు మధ్యాహ్నం 2-0గం. కు బొంబాయి వండి బంగారు మార్కెటు ధరలు: వండి (100 తు) రు 186-4-0, బంగారం తు 1 కి రు 105-7-0, సావరిన్ 1 కి రు 75-4-0.

మద్రాసు రేసులు 1951-52

డిశంబరు మీటింగు

ఆదివారము 16 డిశంబరు 1951.

"స్టూవార్డ్సు" కప్

బుధవారము 26 డిశంబరు 1951.

ప్రకటన

గుంటూరుజిల్లా కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, తెనాలి.

ఈ బ్యాంకునందు గుమాస్తా, సూపర్ వైజర్ వుద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. సదరు దరఖాస్తులు యీక్రింద సంతకము చేసిన వారికి 31-12-1951 తేది లోపల చేరు నట్లుగా పంపుకొనవలెను. ఈవుద్యోగములు ప్రస్తుతము తాత్కాలికముగా నున్నను కొలదికాలములో ఖాయపరచబడుటకు అవకాశములు గలవు.

గుమస్తాలకు జీతము: రు 40 + 21=61/-
సూపర్ వైజర్లకు జీతము: రు 40 + 21- (మరియు ఫిక్సెడ్ టి.ఏ) రు 15=76/-

అర్హతలు:- 1. స్కూల్ ఫైనల్ పరీక్ష యందు తీర్ణులై యుండవలెను.
2. కోఆపరేటివు ట్రయినింగు స్కూల్ యందుండవలెను.

పై ఉద్యోగములకు దరఖాస్తులు పంపుకొనువారు (1) నగదురూపేణ రు 250/- మరియు (2) తాకట్టులేని స్థిరాస్తి రు 500/- విలువకు లేక మద్రాసు టైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కో-ఆపరేటివు సొసైటి ఫిడిలిటి (Fidelity) గ్యారంటి పాలసీ రు 500/-లకు హామీ క్రింద యివ్వగలిగి యుండవలెను.

తెనాలి, 13-12-51 } (సం) వి. కోనయ్య, కార్యదర్శి.

ఉచితము

వకేరి మూలికల గురించిన పుస్తకము ఉచితము

T.B. క్షయకు ఉపయోగపడును.

వివరములకు:
PATEL & CO.,
166, Bhendi Bazar, Bombay 3.
జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

మదనకామేశ్వరలేహ్యం

ఇది మేహములు, నిద్రాక్షయ, నపుంసకత్వ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని అణచి, మంచి బలమును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 2 పోస్టేజి ప్రత్యేకము.

వి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, వెలిదేవి,
(నెల్లూరుజిల్లా)

రాష్ట్రవార్తలు

ఏలూరు

ఈ పట్టణ వాయిబ్రాహ్మణ ద్వితీయ మహాసభ విషయ నిర్ణయసభ ఈ 4 వ నిమోలు రాఘవయ్యగారి అధ్యక్షతను జరిగింది. పాన్నాడి సూర్యనారాయణగారు సభను ప్రారంభించారు. సంఘీయులలో ఐకమత్యం యింకా పెంపొందాలని డా॥ తిరువల్లూరుగారు అన్నారు. కార్యదర్శి నివేదిక సమర్పించిన తిరువాత సెలవునకు పరిపోయే మిల్లుగుడ్డను ఈసంఘాల ద్వారా యిప్పించదమనీ, బీద విద్యార్థులందరికి ప్రభుత్వ వసతిగృహాలలోను పాఠశాలలూ వుచిత వసతి విద్యాభ్యాసవ సౌకర్యాలు కల్పించదమనీ, ప్రభుత్వాన్ని కోరుతూతీర్మానాలు చేశారు. సంఘీయులు ఆయుర్వేద వృత్తిని వృద్ధి చేసుకోవాలనినిశ్చయించారు. మహాసభ అన్నవరపు గోపాలంగారి అధ్యక్షతను జరిగింది. పట్నాల అప్పలనారాయణగారు ప్రార్థనలు చేశారు. ఆర్. ఎం. ఓ. డా॥ కె. వంకటనారాయణగారు సభను ప్రారంభించారు. నిడుమోలు రాఘవయ్య, పసుమర్తి రాజారావుగార్లు ప్రసంగించిన మీదట మూతిన కార్యవర్గ అధ్యక్షుడుగా నిడుమోలు రాఘవయ్య, వుపాధ్యక్షులుగా మాటూరి లక్ష్మయ్య, పాన్నాడి సూర్యనారాయణగార్లు కార్యదర్శిగా పసుమర్తి రాజారావుగార్లు ఎన్నికైనారు.

రాజమండ్రి

పట్టణ యువజన కాంగ్రెసు అధ్యక్షులు చామర్తి శ్రీనివాసరావుగారి అధ్యక్షతను జరిగిన సమావేశములో, ఆర్యాపురం యువజన కాంగ్రెస్ శాఖ నెలకొల్పబడినది. యీ క్రిందివారితో కార్యవర్గము ఏర్పరుపబడింది. శ్రీ కాపు అప్పారావు-ప్రసిడెంటు, శ్రీ మీసాల సత్యం (ఉపాధ్యక్షులు), శ్రీ గొర్రెల శ్రీహరి (ప్ర. కార్యదర్శి) శ్రీ మజ్జిస్వామి నాయుడు, శ్రీ బొడ్డు అప్పారావు (సహాయ కార్యదర్శులు), శ్రీ మూదాబత్తుల సింహాచలం (కోశాధిపతి) మరి 9 మంది కార్యవర్గసభ్యులు.

తాడేపల్లిగూడెం

ఈ పట్టణ గౌతమీ అనాథ సేవా సంఘమునకు యీ దినమువారు ఎన్నికైనారు:

అధ్యక్షులు శ్రీయుతులు విట్టాల వెంకట స్వామి, ఉపాధ్యక్షులు నలగల దానిరెడ్డి, ఉపాధ్యక్షులు కొనగళ్ల జెవయ్య, గౌరవ కార్యదర్శి ఈదుపలి అప్పలస్వామి, సయంక్షి కార్యదర్శి కర్రి పరుశురామ్, కోశాధికారి ఆలపాటి వెంకటరత్నం, విచారణాధికారి చింతా వీరన్న, సహాయ విచారణాధికారి రాయపాటి స్వరాజ్యరావు మరి అయిదుగురు కార్యవర్గసభ్యులు.

భీమవరం

25 వ ఆర్యవైశ్య మహాసభను 1952 మార్చిలో నరసాపురంలో జరుపనిశ్చయించి, యీ క్రిందివారితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేసుకొన్నారు. అధ్యక్షుడుగా తుమ్మలపల్లి వీరభద్రరావు, వుపాధ్యక్షులుగా మోతే నారాయణరావు, ఉమ్మా సత్యనారాయణ, చుండూరి రత్నమ్మ, నూతి లక్ష్మీనారాయణగార్లు, కార్యదర్శిగా ఎ. ఎల్. శెట్టి, సహాయ కార్యదర్శులుగా తుమ్మలపల్లి మంగరాజు, ఆత్మికూరి వెంకట నరసింహం, జవ్వాది అప్పారావుగుప్తగార్లను కోశాధిపతిగా నూమిడి చిన వెంకట శివయ్యగార్లు ఎన్నికైనారు.

విజయనగరం

పట్టణ హరిజనసంఘంవారి అధ్యర్యాన లంకపట్నం హరిజనవాడలో పి. వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన సభజరుపబడింది. ఎ. ఎ. ఆర్. మూర్తిగారు సభను ప్రారంభించేశారు. పట్టణంలో ఒకవ్యక్తి అధ్యర్యాన నడుపబడుచున్న హరిజన బాలబాలికల విద్యార్థివసతి గృహాలను రెంటినీ ప్రభుత్వం వశపరచుకొని నడపాలని అర్థిస్తు ఒక తీర్మానం చేశారు.

అనకాపల్లి

దర్జీపనివారల సంఘ సర్వసభ్యసమావేశం యీరవ తేదీన శ్రీ కోనేటి నూకరాజుగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ పెయ్యూరుల పెంట్రాజుగారి అధ్యక్షులుగను, బోడపాటి రామలింగంగారిని ఉపాధ్యక్షులుగను, పాయిల లక్ష్మీనరసింహంగారిని కార్యదర్శిగను, దివవారి సత్యనారాయణగారిని సహాయ కార్యదర్శిగను, అప్పికొండ సోమలింగంగారిని కోశాధికారిగను, మరి 15 మందిని సభ్యులుగను ఎన్నుకొన్నారు.

పత్తేనపల్లి

ఈ తాలూకా వెనుకబడిన జాతుల మహాసభ యిటీవల మూల్పూరి రామలింగయ్యగారి హైస్కూలులో బింకా నరసయ్యగారి అధ్యక్షతను జరిగింది. అలూరి వీరభద్రయ్యగారి ప్రార్థనానంతరం మార్కాపురం రంగనాయకులుగారు సభను ప్రారంభించారు. అధ్యక్షుడుగా కొమ్మూరి సుబ్బయ్య, ఉపాధ్యక్షుడుగా చేపూరి జలంధరరావు, కార్యదర్శిగా బింకా నరసయ్య, సంయుక్త కార్యదర్శిగా తుమ్మపిచ్చయ్య, కోశాధికారిగా చందా కోటయ్యగారు కార్యవర్గసభ్యులుగా మరి 20 మంది ఎన్నికైనారు. ఆంధ్రరాష్ట్ర పనుకబడినజాతుల వసతిగృహానికి గ్రాంటు త్వరగా యిమ్మని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించేశారు. అన్నం ఆదినారాయణ, దాసరి పూర్ణచంద్రయ్య పాశం వెంకటేశ్వరరావు, వేమవరపు వెంకటేశ్వర్లు, కొండూరి వీరరాఘవాచార్యులు, మురుగుల సీతారామయ్య, జె. బి. ఎక్. రావు, అకురాతి ఆంజనేయులు, ఓంకార సింగుగార్లు ప్రసంగించారు.

ఆహారసమస్యా పరిష్కారానికి సోషలిస్టుపార్టీ కార్యక్రమం

నగరసభలో అశోకమెహతా వివరణ

మదరాసు, డిసెంబరు 17: సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతా నిన్న సాయంత్రం ట్రిప్లికేన్ బీచ్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని వివరించి, ప్రస్తుతం మన్వంతరగతి జనంలో ఏర్పడిన ఆర్థికదుస్థితినిచూచి నిస్పృహ చెంద నవసరంలేదనీ ఇతర ప్రజాస్వామిక రాజ్యాలలోవలెనే పరిపాలన స్వభావమును మార్చగల పార్టీని ఎన్నుకొనే అధికారం ప్రజలకు వచ్చిందని అన్నారు. శ్రీ టి. యస్. రామానుజం సభకు అధ్యక్షతవహించారు.

అశోక్ మెహతా ప్రసంగంలో ఇంకా ఇల్లా అన్నారు. కాంగ్రెసు దేశంలోకల్లా పెద్ద రాజకీయపక్షం. అయినా దాని కార్యక్రమంవల్ల దేశం చిక్కులనుభవించవలసి వస్తోంది. శ్రీ నెహ్రూ సామ్యవాదభావాలకు దూరమైపోతున్నాడు. పోషణజనకు పరిస్థితులకు తగినట్లుగా ఉచిత పద్ధతుల్లో రాయిమీద రాయి పేర్చుకొచ్చినట్లు నిర్మించుకురావాలని నెహ్రూ అంటున్నారు. 30 సంవత్సరాలక్రిందట మితవాదులు అల్లరగ అనేవారు. స్వాతంత్ర్యపోరాటం జాగ్రత్తగ ముందు నడుకలు ఆలోచించుకుంటూ కొనసాగించాలన్నారు. అంటే స్వార్థపరుల ప్రాబల్యం యథాతథంగా వుంచాలని ఆయనఉద్దేశ్యం అయివుండాలి. ఆహార సమస్య కిష్టమవుతుందనే మిష మీద దుస్సెన్నవాడికి భూమి చెందకూడదంటున్నాడు నెహ్రూ. ప్రస్తుతం పరిశ్రమలన్నీ ధనవంతుల చేతుల్లో వున్నాయి. పెద్ద ఉద్యోగులకు జీతాలు ఎక్కువగావున్నాయి అధ్యక్షునితో సహా. తిక్కువ జీతంవారికి ఇవ్వవలసివచ్చినప్పుడే ఆర్థిక చిక్కులు కనిపిస్తాయి వారికి. దేశాభ్యుదయంకొరకు పండిట్ నెహ్రూ కొద్దిమంది ధనవంతుల సహకారం మాత్రం కోరుతున్నారు. ఇదంతా చూస్తే నెహ్రూను మితవాదుల భూతం పట్టుకుందా అనిపిస్తుంది. దేశం కష్టాలలోవున్నమాట నిజమే. అయితే సోషలిస్టుపార్టీవారు కార్మిక వర్గాల సహకార, సానుభూతి లేనిదే దేశం అభివృద్ధికాదని విశ్వసిస్తూ వున్నారు. కొద్దిమంది ధనవంతుల ఆందోళనా సమస్యలు పరిష్కారం కావు. దేశానికి కార్మికవర్గాలే వెన్నెముక. నెహ్రూగారు రచించిన పంచవర్ష ప్రణాళికక్రింద దేశాభ్యుదయం కొరకు రు. 300 కోట్లు ఖర్చు చేయదలచారు. అంతకుమించి ఖర్చుపెట్టే అవకాశం లేదంటున్నారు. పెద్ద పరిశ్రమలను జాతీయంచేస్తే ఆ లాభాలను అభివృద్ధికి వినియోగించవచ్చును. విదేశీ వ్యాపారాన్ని జాతీయచేస్తే సాలుకు రు. 200 కోట్లవరకు దేశాభివృద్ధి నిమిత్తం వినియోగించుటకు వీలు అవుతుంది. పంచవర్ష ప్రణాళిక అమలు జరిగినతరువాత 1956 లో దేశం 1946 వున్న స్థితిలోనే వుంటుంది. ప్రజలకు ఉత్సాహం, బాధ్యత కలుగచేసే కార్యక్రమాన్ని సోషలిస్టుపార్టీ ఇచ్చింది. సోషలిస్టుపార్టీ అధికారంలోకి వస్తేదున్నేవానికి భూమి పంచుతాం. 50 యకరాలకు మించి ఎవరికీ వుండనివ్వం. 100 యకరాలకు పైబడిన భూమిని పరిహారం ఇవ్వకుండా నే పశం చేసుకొని భూమిలేని కార్మికవరాలకు పంచుతాం. దీనివల్ల ఈ వర్గం క్రిందికివచ్చే హరిజనులు ఆర్థికంగా బాగు పడగలరు. భూసేనను ఏర్పరచి ఆహారోత్పత్తిని అధికంచేస్తాం అని అన్నారు.

పరిశ్రమలనుగూర్చి అశోక మెహతా ఇంకా ఇల్లా అన్నారు. దయాదాక్షిణ్యం లేకుండా పరిశ్రమలను జాతీయం చేయవచ్చును. అందువల్ల కొద్దిమంది సహకారం లేకపోయినా పరవాలేదు. సోషలిస్టులు కౌషిటల్ లెవీ విధిస్తారు. 5 లక్షలకు మించినధనం గలవారు కొంతి భాగం వసులుకోవలసి వస్తుంది. వయ్యిరూపాయలకు మించి రు 100 కు తిక్కువ ఆదాయంవచ్చే వారుండరు. సోషలిస్టు కార్యక్రమం ప్రజలలో ఉత్సాహము, కలుపుకోగుణమును సహకారము పెంపొందిస్తుంది.

పరిపాలనా బాధ్యతి గ్రామ పంచాయతీలకు వుంటుంది. పంచాయతీ ప్రతినిధులు ప్రభుత్వం నియమించే ప్రవీణులతో ఒక లాండ్ కమిషన్ ఏర్పాటు చేయబడుతుంది. కార్యవర్గానికి, ప్రజాప్రతినిధులకు పరిపాలనలో బాధ్యతవుంటుంది. ఫాక్టరీలుపనివారలచే కమిటీలద్వారా నిర్వహించబడతాయి. సోషలిస్టుపార్టీ కార్యక్రమంఆచరణయోగ్యమైంది. నెహ్రూ అంటున్నట్లు నినాదంకాదు. కాంగ్రెసువారు 1931-47 మధ్య చెప్పినదే సోషలిస్టులు ఇప్పుడు అమలుజరుపుతామంటున్నారు.

సోషలిస్టులు జాతీయఉద్యమం పంథాలో పోదలచారు. నెహ్రూ ఏగుదాటి తెప్పతగలేసినా సోషలిస్టులు జాతీయ ఉద్యమమును విడనాడరు. కనుక ఓటర్లు తమ ఓట్లును సోషలిస్టుపార్టీ అభ్యర్థులకుఇచ్చి వారిని గెలిపించాలి. కమ్యూనిస్టులకుమాత్రంఇవ్వవద్దు. సోషలిస్టుపార్టీ దేశాభ్యుదయంకోరే ఇతరపార్టీలతో కలిసి పనిచేయుటకు సిద్ధంగా వుందన్నారు.

డా॥ మార్తాండం, శ్రీ కె. జగదీశ అయ్యగార్లు మాట్లాడుతూ సోషలిస్టుపార్టీని బలపర్చాలని అర్థించారు.

ఈ రాష్ట్రంలో తైలశుద్ధి కర్మాగారం

కాల్టెక్సు కంపెనితో రాయబారాలు

మదరాసు, డిశెంబరు 17: కాల్టెక్సు కంపెనివారు నిర్వహించగల ఒక తైలశుద్ధి కర్మాగారం స్థలం అనుకూలాన్ని బట్టి మదరాసులో గాని విశాఖపట్నంలో గాని అనతికాలంలో స్థాపితం కాగలదని నెంచబడుతోంది.

కాల్టెక్సు కంపెనీవారికి ఇండియా ప్రభుత్వానికి యీ విషయమై యిదివరనుండే సంభాషణలు జరుగుతున్నవి. బహుశా రాబోవు జనవరి మధ్యలో ఒక ఒప్పందం కుదరవచ్చును. కర్మాగారానికి దాదాపు 3½ కోట్ల డాలర్లు (సుమారు 17 కోట్ల రూపాయలు) ఖర్చు అవుతుంది.

సభలకు పోలీసు లైసెన్సు

మదరాసు, డిశెంబరు 16: మదరాసు పోలీసు కమిషనరు యీ క్రింది విధముగా ప్రకటిస్తున్నారు.

నగర పోలీసు చట్టం సెక్షను 41 క్రింద బహిరంగసభలు ఊరేగింపులు రాబోవు ఎన్నికల సందర్భమునగాని యితరత్రాగాని జరుపటానికి లైసెన్సులు పొందగోరేవారు యీ దినపత్రికలో పోలీసు అధికారులకు దరఖాస్తులు పెట్టుకోవలసి యున్నది.

అట్టి లైసెన్సుల నిమిత్తం దరఖాస్తులు స్వయంగా గాని లేదా పోస్టుద్వారా గాని ఎగ్మూరు పోలీసు కమిషనరు ఆఫీసులో యుండే ఇంటెలిజెన్సు సెక్షన్ అసిస్టెంటు పోలీసు కమిషనరుకు అందజేయాలి. ఆ దరఖాస్తులపై సాధ్యమైనంత త్వరలో ఉత్తరవులు చేసి పోస్టుద్వారా పార్టీలకు అందజేయడమగును. ఉత్తరవులను స్వయంగా బజయగోరేవారు ఇంటెలిజెన్సు సెక్షను పోలీసు అసిస్టెంటు కమిషనరును ఆయన ఆఫీసులో చూడవచ్చును.

క్రీడారంగం:

బొంబాయి క్రికెట్ టెస్టు

బొంబాయి, డిశెంబరు 17: బొంబాయిలో ఇంగ్లండు జట్టుకు ఇండియా జట్టుకు జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు పోటీలో ఇంగ్లండుజట్టు నిన్న తిమ మొదటి ఇన్నింగ్సులో ఆట ముగిసే వేళకు 4 వికెట్ల నష్టానికి 268 పరుగులు చేశారు. గ్రావెనే 120 పరుగులతో ఇంకా బాటింగు చేస్తున్నాడు. ఈ రోజు సెలవు. తిరిగి ఆట రేపు ప్రారంభ మౌతుంది.

స్కోరు వివరాలు: ఇండియా మొదటి ఇన్నింగ్సులో 9 వికెట్లకు 485 పరుగులు చేసి డిక్లేర్ చేశారు. ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సు- లెనర్ 5, కాబర్ట్ 44, గ్రావెనీ (నాట్ అవుట్) 120, స్పూనర్ 46, కెన్యాన్ 21, వాట్కిన్స్ (నాట్ అవుట్) 17. ఎక్సాస్ 10 మొత్తం 4 వికెట్ల నష్టానికి 268 పరుగులు. సాహోనీ, అమరనాథ్, హజారే ఇరోక వికెట్ తీసుకొన్నారు.

మద్రాసు ఫుట్‌బాల్ లీగు

మద్రాసు, డిసెంబరు 17: పస్టు డివిజన్ ఫుట్‌బాల్ లీగులో గత సాయంకాలం స్టేడియమ్‌లో జరిగిన ఆటలో వింకో స్పోర్టున్కు బ్రజట్టు 2 గోల్సులో బి. అండ్. సి. మిల్సు జట్టును ఓడించారు. అంతకు ముందు పచ్చయప్పాస్ ఫుడ్‌బాల్ క్లబ్ జట్టుకు, దక్షిణరైల్వే జట్టుకు జరిగిన ఆట డ్రా అయినది. ఉభయ పక్షాలవారు చెరొక గోలు చేశారు.

'సిట్టీస్లైక్ లాంగ్ బోటీ'

మద్రాసు, డిసెంబరు 16: చెన్నరాష్ట్ర సైక్లింగుసంఘ యాజమాన్యం క్రింద నేటి ఉదయం జరిగిన 70 మైళ్ళ సైక్లింగు పోటీలో మలయన్ ఛాంపియన్ అదయార్ సింగు గెలుపొందారు. ఆయన మొత్తందు రం 3 గంటల 40 నిమిషాల 45 సెకండ్లలో సైకిల్ చేశారు. బి. ఎస్. మణి ద్వితీయస్థానం ఆక్రమించాడు.

బసాలట్ జాక్రికెట్ టూర్నమెంటు

హైదరాబాదు, డిశెంబరు 16: బసాలట్ జాక్రికెట్ టూర్నమెంటు ఫైనల్‌లో ఆల్ సెయింట్స్ హైస్కూల్ జట్టు ఈ రోజున మదరాస్ అలియా జట్టును ఒక్క పరుగులో ఓడించారు. ఆల్ సెయింట్స్ ఆటగాడు ఇఫికార్ 100 పరుగులు చేశాడు. అలియా బాబ్ లలిత్ మోహన్, ఆల్ సెయింట్స్ బౌలరు నజీముద్దీన్ ఇడి, కార్ లు బోలింగులోకూడా విశేషమైన ప్రతిభ ప్రదర్శించి చెరొక 8 వికెట్లు తీసుకున్నారు.

స్కోరు వివరాలు:- ఆల్ సెయింట్స్-264, 157 మదరాసీ అలియా-216 204. ఆల్ సెయింట్స్ బ్యాట్స్‌మన్ హర్లధర్‌కు, మదరసీ అలియా బౌలర్ లలితమోహన్‌కు ప్రత్యేక బహుమానాలు ఇవ్వబడినవి.

మద్రాసు వార్తలు

సింహళంలోని భారత హైకమీషనర్

మదరాసు, డిసెంబర్ 16: సింహళంలోని భారతీయ హైకమీషనర్ శ్రీ కె. పి. కేశవమీనన్ స్వంతపని మీద మదరాసువచ్చారు. విలేఖరులతో కూట్లాడుతూ ఇండియా, సింహళం మధ్యజరుగుతున్న వాణిజ్యసంప్రదింపులు త్వరలోముగిసి ఇండియా ప్రభుత్వం ముసాయిదాను ఆమోదించగానే ఒడంబడికమీద సంతకాలు జరుగుతాయన్నారు.

డచ్ రాయబారి

ఇండియాలోని డచ్చి రాయబారి మిస్టర్ ఎ. ఎం. ఎల్. బింకెల్‌మాన్ ఢిల్లీనుండి ఇవ్వాళ మదరాసుకు వచ్చారు. విమానాశ్రయంవద్ద వారికి మదరాసులోని డచ్చి కౌన్సల్ ఛార్లెస్, కాంకల్పట్ కలెక్టరు శ్రీ ఆర్. కోటేశ్వరరావు, గవర్నర్ అంగరక్షకుడు కాప్టెన్ భగవాన్‌దాస్ రాయబారికి స్వాగతమిచ్చారు. రాయబారి గిండీప్రభుత్వ భవనంలో బసచేస్తున్నారు.

పుష్ప ప్రదర్శన

ఫిబ్రవరిలో జరుగు వార్షిక పుష్ప ప్రదర్శనం నిమిత్తం పూలతో పైలను అమర్చేనిమిత్తం పీపుల్సుపార్కులోని మైలేడీస్ గార్డెను జనవరి 1 నుండి కొంతి కాలం మూసివేయబడుతుంది.

రైల్వే గౌరవమేజిస్ట్రేటుల సమావేశం

మద్రాసు, డిసెంబర్ 10: దక్షిణ రైల్వేలోని గౌరవ మేజిస్ట్రేటులసమావేశం యిక్కడ రైల్వేభవనాలలో నేడు జరిగింది. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు కె. ఎల్. క్రాఫర్డ్ గారు సభనుప్రారంభిస్తూ, రైల్వేస్టేషన్లో సహకరిస్తున్నందుకు యీ మేజిస్ట్రేట్లను అభినందించారు. సభకు డెప్యూటీ చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు ఎ. ఆర్. రావుగారుఅధ్యక్షతి వహించారు. హద్దుమీరి నడిచేవారికీ, టిక్కెట్టులేకుండా ప్రయాణం చేసేవారికి శిక్షలనువిధించే విషయాలలో కొన్ని నిర్ణయాలు చేశారు.

పెట్రోలుపై ఎక్సయిజు పన్ను

మదరాసు, డిసెంబర్ 16: గాలను పెట్రోలుమీద వసూలుఅయ్యే 15 అణాల సెంట్రల్ ఎక్సైజు నుండి సెంట్రల్ రోడ్ ఫండుకుఇచ్చే విరాళమును 2½ అణాలనుండి 6 అణాలకు పెంచాలని శ్రీ టి. ఎస్. సంతానంగారు మదరాసు మోటారు వెహికల్స్ ఎయిడ్ టుర్బెంట్సుసంఘ వార్షికోత్సవ మునకు అధ్యక్షతవహిస్తూ సూచించారు.

మోటారు వెహికిల్స్ టాక్సును తగ్గించాలని, సేల్సుటాక్సు విధింపును సంస్కరించాలని అధ్యక్షుడు అన్నారు.

ప్రెసిడెన్సీ కళాశాల విద్యార్థుల దక్షిణ భారత యాత్ర

మద్రాసు, డిసెంబరు 16: ప్రెసిడెన్సీ కాలేజీ ఎకనమిక్స్ ఎసోసియేషన్ సభ్యులు 32 మంది, 4 గురు ప్రొఫెసర్లు యీ 17 నుండి జనవరి 2 వరకు దక్షిణ భారతి దేశంలోనూ, సింహళంలోనూ పర్యటించి తేయాకు, రబ్బరు తోటలు, చెతిపనులను, వాటికి సంబంధించిన పరిశ్రమలను, బట్టలమిల్లులను పరిశీలిస్తారు. ఈ జట్టుకు ఎం. ఎస్. ప్రకాశరావు, పి. బలరామశాస్త్రిగార్లు నాయకత్వం వహిస్తున్నారు.

సివిల్ సప్లయిస్ డిప్యూటీ కమిషనరు పదవి రద్దు

మదరాసు, డిశెంబరు 16: రెవిన్యూ బోర్డులో సివిల్ సప్లయిస్ సెంట్రల్ రేంజి డిప్యూటి కమిషనరు పదవి రద్దు చేయబడింది. ఈ స్థానంలో పని చేస్తూ ఉండిన శ్రీ టి. యస్. అవుడియప్ప పిళ్ళగారు నిన్న ఛార్జీ యిచ్చివేశారు. ఇకమీద నుండి ఉత్తర జిల్లాలకు ఒక డిప్యూటి కమిషనరు దక్షిణ జిల్లాలకు మరొకరు మదరాసులో ప్రధానకార్యాలయము కలిగి వ్యవహరిస్తారు. ఖర్చు తగ్గింపు విధాన ననుసరించి యిదివరకే సివిల్ సప్లయిస్ కమిషనరు పదవి అహారధాన్యాల రేషనింగ్ డిప్యూటి కంట్రోలర్ల రెండు పదవులు రద్దు చేయబడ్డాయి. గుమాస్తాలలో కూడా కొంతిమందిని తీసివేశారు.

రేడియో

డిసెంబరు 19 బుధవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 అంగ్లమున వా॥ 10-10 నుండి 12-15 వరకు బొంబాయి క్రికెటు టెస్టు సమీక్ష.

మ॥ 1 మద్రాసు వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1 40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 బొంబాయి క్రికెటు టెస్టు సమీక్ష.

సా॥ 5 30 బొంబాయి క్రికెట్ టెస్టు లమీక్ష 5 35 వి. వీరభద్రరావు వీణ 5-50 టి. పద్మావతరావు 6.10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6.20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6 30 గ్రామస్థుల కార్యక్రమం ఆటోటు పోషణ ప్రసంగం గీతం విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 పనుదరిత్ర పురాణం కాలక్షేపం 7-30 సంగీత కచేరి 7.45 కావ్యములలో ప్రణయరేఖలు ప్రసంగం మలుకుట్టు రామకృష్ణ 8 వి. వీరభద్రరావు వీణ 8 15 రాగం తానం పల్లవి ఎస్. పి. నాగపాణి 9 అంగ్లమున వా॥ 9.15 శ్రోతలు కోరినపాటలు 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7.15 తమిళమున వా॥ 7.30 దుక్కిటి యజ్ఞరామయ్య వీణ రేఅంగ్లమున వా॥ 8-15 ముగింపు

మ॥ 12 30 టి. యస్. వీరరాఘవన్ వయొలిన్ 1 మహిళామండలి తమిళమున 1-30 గీతమంజరి (రి) 1 40 హిందీలో వా॥1-50 వీణం సంగీతం 2 తమిళమున వా॥ 2-10 (బి) వరె 2 45 ముగింపు.

సా॥ 4 మద్రాసు (బి) వరె పాశ్చాత్య సంగీతం 5-30 వి. కె. వి. రాజ వీణ్రభా 6 అంగ్లమున వా॥ 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము అంగ్లమున వాణిజ్య వా॥ 6.20 ప్రేమాదొరైస్వామి గానం 7 తిరెగానం 7-15 తమిళమున వా4 7-30 జాంత్రసమ్మేళనం 7-45 తమిళంలో ప్రసంగం 8 దేవరనామా 8.15 టి వి. పద్మజత 9 అంగ్లమున వా॥ 9-15 విదేశభాషల అభ్యాసం యస్. లయోవెచ్ విల్లోస్ అంగ్ల ప్రసంగం 9-30 మద్రాసు (బి) వరె 10 30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7.15 ఎస్. వి. సుబ్బయ్యభాగవతార్ 7.30 మద్రాసు (ఎ) వరె. 8 15 ముగింపు.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (రి) 1.30 అంగ్లమున వా॥ 1.40 వీణం సంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 గోటువాద్యం విలయ విద్వాంసుడు 2-15 కె. కె. పాదర 2.45 ముగింపు.

సా॥ 4 హెచ్. వై నారాయణ్ 4.30 మద్రాసు (ఎ) వరె 5.30 (ఎ) వరె 6.20 నాయుం సంగీతం (రి) 6.30 గ్రామస్థుల కార్యక్రమం ఆటోటు పోషణ ప్రసంగం గీతం విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణం 7 తెలుగున వా॥ 7-15 పనుదరిత్ర పురాణం 7-30 మద్రాసు (ఎ) వరె 7-45 సాంఘిక పరిపాలన ప్రసంగం టి. ప్రభాకరనాయుడు 8 శిల్పకుసుమం నాటక 8.30 మద్రాసు (ఎ) వరె 9-30 (బి). సంజంధయ్య నేణువు 10 శాస్త్రీయ సంగీతం 10-30 ముగింపు.

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7.15 తెలుగు హిందీలో నేడు కార్యక్రమ సమీక్ష 7-20 కె. నటరాజన్ 7.50 ద్రాక్ష మహమ్మద్ వజీర్ 8 అంగ్లమున వా॥ 8-15 భ్యాల్ శంకర్‌లాల్ 8.30 మజల్‌గీత్ మహమ్మద్‌వజీర్ 8 45 సితార్ జవీద్ లతీఫ్ ఉర్దూలో వా॥ 9.15 ముగింపు.

మ॥ 12 30 ప్రేమపుకార్ ధికార్దులు 1-50 మహారాష్ట్రమున వా॥ 1 (రి) సంగీతం 1 30 అంగ్లమున వా॥ గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥ 2 ముగింపు.

సా॥ 5 30 పిల్లల కార్యక్రమం 6 అంగ్లమున వా॥ 6.10 సాంఘిక ప్రకటనలు 6.20 తుమ్రీ మామూద్‌బేగ్ 6-30 సితార్ జవీద్ లతీఫ్ 6 45 గ్రామసీమ అష్టవధులు అలిదాస్ రావ్ ఆప్టే 7 తెలుగున వా॥ దైరీవదతులు ప్రసంగం నవ్యకావ్యగానము రాయ పోలు సుబ్బారావుగారి రచనలు బి (కామరాజు) విశేషాలు మార్కెట్‌రేటులు వాతావరణం 7.45 కన్నడమున వా॥ 8